303159

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

Phone
కంబిధ్నిపరం కాశ్మీర్
బెంగుళూర్ బెనారస్
పట్టుచీరలకు
మెహర్ క్లాత్ షాప్

ఆంధ్రపత్రిక

నీల్-కాల్
శ్రేష్ఠమైన ఫౌంటెన్‌సిరా
NEEL-KAAL INKS
For Superior pens
KALA PARISHAT P.B.No.329 GUNTUR-4. A.P

Regd H No 506 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 56, సంచిక 289

విజయవాడ, బుధవారం 22 - 1 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

దౌర్జన్యానికి దిగిన విద్యార్థులపై లాఠీచార్జీ, బాష్పవాయువు ప్రయోగం

హైదరాబాద్ కాలేజీ కోసం ఘర్షణ

రాళ్లదెబ్బలు, లాఠీచార్జీవల్ల పలువురికి గాయాలు: కాలేజీలో సమ్మె సాగింపు: స్కూళ్లు కూడా బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 21 :

ఈరోజు ఉదయం నిజాం కళాశాల పరిసరాలలో దౌర్జన్యానికి దిగి రాళ్లు రువ్విన విద్యార్థుల గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు; బాష్పవాయువు ప్రయోగించారు.

ఈ విద్యార్థులు ప్రత్యేక తెలంగాణా కోసం ఆందోళన జరపడం ప్రారంభించి ఇవాళటికి 7 వ రోజు. లాఠీచార్జివల్ల, రాళ్లదెబ్బలవల్ల చాలా మంది గాయపడ్డారు.

ప్రత్యేక తెలంగాణా కోసం ఆందోళన జరుపుతున్న విద్యార్థులు కళాశాలలోపలినుంచి రోడ్డు పైన నిలబడి ఉన్న పోలీసు దళాలపైన పది నిముషాల పాటు విపరీతంగా రాళ్ళవర్షం కురిపించినప్పుడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చింది. రాళ్ళు విసిరినప్పుడు ఒక సబ్-ఇన్‌స్పెక్టరుకు కంటికింద గాయం తగిలింది. బాష్పవాయువు గొట్టాలు తగిలి కొంతమంది విద్యార్థులు గాయపడ్డారు.

ఆ తరువాత పోలీసులు కళాశాల ఆవరణలోకి ప్రవేశించి లాఠీచార్జి జరుపగా పలువురు విద్యార్థులు— కొందరు తీవ్రంగా—గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను పోలీసులు ఆసుపత్రికి చేర్చారు. కళాశాల లోపల గాయకులలో సహా కొందరు విద్యార్థులను పోలీసులు స్వాధీనంలోకి తీసుకోవడం కూడా జరిగింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఇతరయివర్సిటీల విద్యార్థులు రాజధానిలో మేడే ఏడవరోజు సమ్మెను కొనసాగిస్తున్నారు.

తెలంగాణా రక్షణలు గట్టిగా అమలు జరగాలని కోరుతున్న విద్యార్థుల పక్షాన ఒకరి తరువాత ఒకరు నిరాహార దీక్ష చేయడం నేడు కూడా కొనసాగింది.

తెలంగాణా ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులు నూమూలుగానే పదిన్నర గంటలకు నినాదాలు చేస్తూ నిజాంకళాశాల-చేసమావేశంజరిపారు. సమావేశంలో విద్యార్థి నాయకులు ఉదయం లక్ష్యాలను పునరుదాటించారు. తరువాత ఆవరణలో నుంచి వెళ్ళిపోవడానికి గేటువరకు వచ్చినవారు గేటు బయటవున్న పోలీసులను చూసి, రాళ్లు విసరడం ప్రారంభించారు. రాళ్లు అవేగంగా వచ్చి పడుతున్నప్పటికీ పది నిముషాల పాటు సహనం చూపిన తరువాత పోలీసులు ఆత్మరక్షణకోసం బాష్పవాయువు ప్రయోగించారు. రాళ్లతోబాటుగా కొందరు విద్యార్థులు బాష్పవాయువు గొట్టాలను తిరిగి బయటకు విసరడం కొనసాగించేసరికి పోలీసులు కళాశాల ఆవరణలోకి వెళ్లి లాఠీచార్జి జరిపారు. కళాశాల భవనంలో దాగివున్న కొందరు విద్యార్థులను పోలీసులు స్వాధీనంలోకి తీసుకువచ్చారు. పోలీసుల ఆవరణలోకి ప్రవేశించేసరికి విద్యార్థులు వెనుకవైపునుంచి గోడదూకి పారిపోయారు. ఆ విధంగా వెళ్లిన కొందరు విద్యార్థుల సమూహం కళాశాలకు దూరంగా వున్న హైదరాబాదు రోడ్డులో ఒక హోటల్‌వద్ద ఉన్న సినీమా పోస్టరును తగులబెట్టి రోడ్డు పైన వచ్చే పోయే వాహనాలకు ఆటంకంగా చెత్త కుప్పతో ఒక్క అడ్డు కట్ట వేశారు. ఇది కొనసాగుతుండగా అక్కడికి చేరిన పోలీసుదళాలు మరొక మారు లాఠీచార్జి జరిపారు. అక్కడ కూడా బాగా రాళ్లు విసరడం జరిగింది.

కళాశాల ఆవరణలోకి ప్రవేశించడానికి తాను అనుమతి పొందలేదు కాని భవనంలో ప్రవేశించే ముందు అంగీకారాన్ని పొందారని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ పురాణిక్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కళాశాల టీచర్లేరీ సిబ్బంది ఎమర్జెన్సీ భవనంలోకి ప్రవేశించి పోలీసులు లాఠీలతో తీవ్రంగా కొట్టారని, సిబ్బంది అంతా కలసి పత్రికా ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. గాయపడిన వారు బయటకు తమ గాయాలను పోలీసులకు చూపించారు. ప్రిన్సిపాల్ పురాణిక్ బయటకు రాని విషయం నిమిత్తం ఆసుపత్రికి పంపారు.

పి. టి. ఐ. విలేకరి ఇలా వ్రాస్తున్నారు.

విద్యార్థులను చెదరగొట్టడానికి నిజాం కళాశాలలోపల వున్న విద్యార్థులు బయటికి వచ్చి ఇంటా అమలులో వున్నదని నిషేధాజ్ఞలను ఉల్లంఘించే ప్రయత్నం చేశారని డి. పి. ఐ. శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. అంతకు ముందు నివారణగా రాళ్ళు రువ్వుతున్నంతసేపు తప్పనిసరి అయి, పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారని, కళాశాల ఆవరణలోకి వెళ్లి లాఠీచార్జి చేయవలసి వచ్చిందని ఆయన చెప్పారు. విద్యార్థులు విసిరిన రాళ్లవలన, బయటవున్న టైర్—బస్ స్యాండ్ అద్దాలు పగిలిపోయాయని కూడా ఆయన వివరించారు.

బషీర్‌బాగ్‌లో కొందరు విద్యార్థులు రోడ్డుపీట పెట్రోలు పోశారని, దానిని తగుల బెట్టే ప్రయత్నం చేశారో లేదో తాను చెప్పలేనని, ఆ వెంటనే లిస్టింటు పోలీసు కమిషనర్ శ్రీ వెంకటరావు వారిని వెంటాడి చెదరగొట్టారని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

హైదరాగూడాలో వున్న కంపెనీల రిజిస్ట్రారు కార్యాలయంలోకి విద్యార్థులు వెళ్లినందున, కార్యాలయంలోనికి కూడా వెళ్లి పోలీసులు వారిని చెదరగొట్టడం జరిగిందని చెప్పారు.

నేడు జరిగిన అల్లర్లు ఉద్దేశ్య పూర్వకంగా విద్యార్థులు చేసినవిగా తాము అభిప్రాయపడుతున్నామని చెబుతూ, 34 మంది విద్యార్థులను, నాయకులను అక్రమంగా సమావేశపరచి పోలీసులను కొట్టడం, గాయపరచడం, దాడి జరపడం, ఏవో కొన్నింటిని దగ్ధంచేసే చేశారనే ఆరోపణలపైన అరెస్టు చేశామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

హైదరాబాద్‌లో పోలీసిక్ విద్యార్థులు, సికింద్రాబాద్‌లో సైన్సు కళాశాల విద్యార్థులు ఒక సమూహంగా బయటికి వచ్చే ప్రయత్నం చేసినప్పుడు, పోలీసులు వారిని చెదరగొట్టారని కూడా ఆయన అన్నారు.

నిజాం కళాశాల ఆవరణలోకి ప్రిన్సిపాల్ అనుమతి లేకుండా పోలీసులు ప్రవేశించారన్న విషయాన్ని అతను ధృవీకరించలేదు. అత్యావశ్యకాలు జరపడానికి విద్యార్థులు కళాశాల ఆవరణను కేంద్రంగా చేసుకున్నప్పుడు, ఈ విధంగా జరపడం తప్పనిసరి అవుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానం ఇచ్చారు.

పోలీసు కమీషనర్లకు 13గురు విద్యార్థులకు గాయాలు

హైదరాబాదు, జనవరి 21 : పది ముగ్గురు విద్యార్థులు, ఒక డిప్యూటీ పోలీసు కమిషనర్ (హెడ్ క్వార్టర్స్) ముగ్గురు అసిస్టెంట్ కమిషనర్లతోసహా పదిముగ్గురు పోలీసు అధికారులు ఈ అల్లర్లలో గాయపడ్డారని, ఆ తరువాత డిప్యూటీ పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) శ్రీ కె. వి. వి. సుబ్రహ్మణ్యం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ముగ్గురు సబ్-ఇన్‌స్పెక్టర్లు, నలుగురు విద్యార్థులను ఆసుపత్రిలో చేర్చడం జరిగిందని ఆయన చెప్పారు.

పోలీసులు ఇరవై ఆరుసార్లు బాష్పవాయువును ప్రయోగించారని కూడా డి. వి. వి. తెలియజేశారు.

నలుగురు విద్యార్థి నాయకులతో సహా మొత్తం 34 మంది విద్యార్థులను అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు.

పోలీసుల కథనం

నిజాం కళాశాలలోపల వున్న విద్యార్థులు బయటికి వచ్చి ఇంటా అమలులో వున్నదని నిషేధాజ్ఞలను ఉల్లంఘించే ప్రయత్నం చేశారని డి. పి. ఐ. శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. అంతకు ముందు నివారణగా రాళ్ళు రువ్వుతున్నంతసేపు తప్పనిసరి అయి, పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారని, కళాశాల ఆవరణలోకి వెళ్లి లాఠీచార్జి చేయవలసి వచ్చిందని ఆయన చెప్పారు. విద్యార్థులు విసిరిన రాళ్లవలన, బయటవున్న టైర్—బస్ స్యాండ్ అద్దాలు పగిలిపోయాయని కూడా ఆయన వివరించారు.

(మిగతా 2 వ పేజీలో)

ప్రాగ్‌లో 50 వేలమందిచే రష్యా వ్యతిరేక ప్రదర్శన

ప్రాగ్, జనవరి 21 : ప్రాగ్‌లో నిన్న సుమారు 50 వేలమంది బహిరంగ ప్రదర్శన జరిపారు.

చెక్‌లో సంస్కరణ ఉద్యమం కోసం గత ఆదివారంనాడు ఆత్మాహుతి చేసుకున్న జాన్ పలాక్ అనే విద్యార్థి స్మారకార్థం వెన్సిస్లాస్ కూడలిలో స్మారకచిహ్నం నిర్మిస్తారని పేర్కొనబడింది.

ప్రదర్శకులు నల్లజెండాలు, జాన్ పలాక్ చిత్రపటాలు చేతబూని పూలదండలు జరిపారు.

రెడ్ ఆర్మీ కూడలికి జాన్ పలాక్ కూడలి అని నామకరణం చేస్తున్నట్లు ఒక విద్యార్థి ప్రతినిధి చెప్పారు.

వార్సా సేనల దురాక్రమణ తర్వాత ప్రాగ్‌లో పెద్ద ప్రదర్శన జరగడం ఇదే ప్రథమం.

విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వం అంగీకరించకపోతే తన తర్వాత మరికొందరు విద్యార్థులు ఆత్మాహుతి చేసుకుంటారని జాన్ పలాక్ మరణించడానికి ముందు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

కార్మికులు కూడా నిన్నటి ప్రదర్శనలతో కలిశారు.

చెక్ ప్రధాని ఆల్‌డిచ్ సెర్నిక్, పార్టీ మెంటు మాజీఅధ్యక్షుడు జోసఫ్‌స్మర్కోవ్‌స్కీలతో చర్చలు జరుపుతున్నామని విద్యార్థి నాయకులు ప్రకటించారు.

సోవియట్ రష్యాకు ఎలాంటి రాయితీలు ఇవ్వరాదని జాన్ పలాక్ చెప్పినట్లు విద్యార్థి నాయకులు తెలిపారు.

వార్సా సేనల దురాక్రమణ తర్వాత ప్రాగ్‌లో పెద్ద ప్రదర్శన జరగడం ఇదే ప్రథమం.

"వెంటనే ఆందోళన విరమించండి"

విద్యార్థులకు జనసంఘ్ నాయకుడు శ్రీ వి.రామారావు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21 : విద్యార్థులు అందరూ వెంటనే తెలంగాణా ఆందోళనను విరమించాలని, అట్లు విరమించి ప్రశాంత వాతావరణాన్ని కల్గించి, అఖిలపక్ష నిర్ణయాలను అమలుజరపడానికి న్యాయమైన ఒక అవకాశాన్ని యివ్వాలని జనసంఘంపార్టీ శాసన సభ్యుడు శ్రీ వి. రామారావు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ రామారావు యిలా చెప్పారు : జనవరి 18, 19 తేదీలలో యీ ఆందోళనను సమీక్షించడానికి జనసంఘం రాష్ట్ర పార్లమెంటరీబోర్డు యిక్కడ సమావేశమైంది. వరంగల్, ఖమ్మం జిల్లాల కార్యకర్తలు ఆ యా జిల్లాల నివేదికలను సమర్పించారు. మండలి వారు ముఖ్యమంత్రి భవనములో ప్రతిపాదించబడిన అఖిలపక్ష ప్రతినిధులు ఆమోదించిన నిర్ణయాలను పరిశీలించారు. వెంటనే విద్యార్థులు ఆందోళనను విరమించి, నిర్ణయాలు అమలు కావడానికి ఒక అవకాశం యివ్వడం సమంజసమని మండలివారు అభిప్రాయపడ్డారు. లేనిచో ఆందోళన కొనసాగిస్తూ వుంటే స్వార్థపరులు కొందరు యిందులో చేరడంవల్ల పరిస్థితి అధ్వాన్నం అయ్యే ప్రమాదం ఏర్పడింది.

అందువల్ల వెంట విద్యార్థులు ఆందోళనను విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం యేమైనా అలసత్వం చూపిస్తే ఫిబ్రవరి 14 నుంచి శాసనమండలి సమావేశం ఎలాగూ ప్రారంభమవుతుందిగనుక దీనిని అక్కడ ప్రస్తావించే అవకాశం ఎలాగ వుంటుంది.

డి. ఎస్. రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 21 : అఖిలపక్ష ఒప్పందంలో ఇవ్వబడిన హామీల దృష్ట్యా విద్యార్థులు సమ్మె ఆందోళన విరమించాలని నిన్న తమను కలుసుకున్న విద్యార్థి నాయకులకు ఉస్మానియా యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. యస్. రెడ్డి విజ్ఞప్తి చేశారు.

తాము ఆందోళనను శాంతియుతంగా నిర్వహిస్తామని విద్యార్థి నాయకులు వైస్ ఛాన్సలర్‌కు హామీ యిచ్చారు. వారు ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని విద్యా సంస్థలలో ప్రాంతీయ బేధాలు లేకుండా అవకాశాలు ఇవ్వబడతాయని చేసిన ప్రకటన విషయంలో తమ అసంతృప్తిని తెలిపుచ్చారు. డాక్టర్ డి. యస్. రెడ్డి తమ కలుకుబడి వినియోగించి ముఖ్యమంత్రితో న్యాయమైన చర్చలకు అవకాశం కల్పించి వారి అపోహలు తొలగించగలమని అన్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లిఖార్జున్, జాయింట్ సెక్రటరీ శ్రీ శ్రీనివాసరెడ్డి, ఇంజినీరింగు కాలేజీ యూనియన్ అధ్యక్షుడు కార్యదర్శి (శ్రీయుతులు సోహన్‌రెడ్డి, హనుమంతరెడ్డి) ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 21: ముఖ్యమంత్రి అఖిలపక్ష నాయకుల సమావేశంలో కుదిరిన ఒప్పందం సముంజసమైందని, విద్యార్థులు తెలంగాణా ఉద్యమాన్ని విరమించాలని జనసంబంధ శాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణ విజ్ఞప్తి చేశారు. జాప్యం లేకుండా ఈ ఒప్పందాన్ని అమలు జరపడానికి ముఖ్యమంత్రి కృతనిశ్చయమై ఉన్నారని తెలంగాణాకి పూర్తిగా న్యాయం జరుగుతుందని శ్రీ కొండాలక్ష్మణ అన్నారు.

రాష్ట్రీకమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 21 : అఖిలపక్ష ఒప్పందం దృష్ట్యా తెలంగాణా పోరాట ఉద్యమాన్ని ఉపసంహరించాలని తెలంగాణా విద్యార్థులకు అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ యొక్క రాష్ట్ర కార్యవర్గం నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

అధికార పక్షంలోనే కొన్ని స్వార్థ ప్రయోజనాలుగల వర్గాలే అధికార దాహంతో ఈ ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహించి, తెలంగాణా ఉద్యమాన్ని కొనసాగింపజేస్తున్నారని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఆరోపించింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొనబడింది. "కమ్యూనిస్టు పార్టీ అఖిలపక్ష ఒప్పందాన్ని హర్షిస్తున్నది.

దీన్ని నమ్మకంగా అమలు చేయడంలోనే రెండు ప్రాంతాలసమైక్యత సాధ్యమవుతుందని ఆ ప్రకటన వివరించింది. దీనిని అక్షరాలా అమలు చేయటమే ప్రభుత్వ బాధ్యత. దీని నేమాత్రం ఉల్లంఘించినా సమైక్యతకు భంగం వాటిల్లుతుంది అని వారు హెచ్చరించారు.

"ఇప్పుడే ఒప్పందంపై అన్ని పార్టీలు సంతకాలు చేశాయి గనుక ఆయా పార్టీలు వీటి అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంకా ఆ ప్రకటన ఇలా పేర్కొన్నది ఆంధ్ర ప్రజలకు ఈ తెలంగాణా ఉద్యమం అన్నది తమకు వ్యతిరేకంగా జరుగుతున్నదిగాదని, ప్రభుత్వం చేసిన అన్యాయాలకు వ్యతిరేకంగా జరుగుతున్నదేనని గుర్తించాలి అని విజ్ఞప్తి చేస్తున్నాము.

కమ్యూనిస్టు పార్టీ "తెలంగాణా విద్యార్థుల ఆందోళన ఫలించింది కనుక విరమించుకోవాలి" అని ఈ ప్రకటనలో ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది "తెలంగాణా పేర్పాటు ఉద్యమం ప్రజలకు ప్రమాదకరమైందని ఈ ప్రకటనలో హెచ్చరించింది.

నిక్సన్ కారుపై రాళ్లు, పొగబాంబు

వాషింగ్టన్‌లో ప్రదర్శకుల దుశ్చర్య : పోలీసులతో ఘర్షణ పలువురికి గాయాలు

వాషింగ్టన్, జనవరి 21: అమెరికా నూతనాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నిన్న అధ్యక్ష పదవీస్వీకరణకై వైట్‌హౌస్‌కు వెడుతుండగా ఆయన కారుపై గుంపులోనివారు ఒక పొగబాంబును రాళ్ళను విసిరారు.

నిక్సన్ లిమోసిన్ కారులో ప్రయాణం చేశారు. పొగ బాంబు పేలలేదని రహస్యపోలీసు శాఖ అధికారులు చెప్పారు.

పదుమూడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శకులు 400 మంది త్రోవలో మూడు చోట్ల ఆ నిక్సన్ కారు వెడుతుండగా 'వియత్నామ్‌లో యుద్ధాన్ని వెంటనే విరమించాలి' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

నిక్సన్ కారు, దాని వెనుక వస్తున్న కార్లకు, ప్రదర్శకులకు, ప్రజలకు నడుమ మొత్తం మూడు శ్రేణులలో సైనిక దళాలను గస్తీ వుంచారు. రహస్యపోలీసు దళాలు కూడా నగర మంతా తిరిగాయి.

సైనిక దళాలు సర్వసన్నద్ధం చేయబడినవి. ప్రజలలోను, ప్రదర్శకులలోను ఎరుపు, నీలం రంగుగల వియత్నాంగ్ పతాకాలు అక్కడక్కడ కనిపించాయి.

ఒకచోట పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య జరిగిన కొట్లాట సందర్భంగా ఒక ప్రదర్శకుడ్ని పోలీసులు అరెస్టు చేశారు.

సుమారు 400 మంది ప్రదర్శకులకు పోలీసులకు మధ్య నిన్న సంఘర్షణ జరిగింది.

ఈ ప్రదర్శకులు "హో, హో, హో చి మిన్, వియత్నాంగ్ జయిస్తోంది", "మరి నాటు గేళ్ళపాటు చావులు" అంటూ నినాదాలు చేశారు.

నిక్సన్ కారు ప్రయాణం చేసే రహదారిలో నుంచి ప్రదర్శకులను తరిమివేయడానికి పోలీసుదళాలు ప్రయత్నించిన సందర్భంలో ఘర్షణలు జరిగాయి. ప్రదర్శకులలో కొందరు ఉక్కు టోపీలు ధరించి పోలీసులపై తిరుగుబడ్డారు. ఒక ప్రదర్శకుడు పోలీసుల చేతుల్లోని ఇనుపముళ్ళ గొలుసు దెబ్బకు క్రిందపడినాడు అతడిని పోలీసు వ్యానులో పడవేశారు. 43 మందిని కూడా అరెస్టు చేశారు.

మరొకచోట అమెరికా జాతీయ పతాకాలను తగులబెడుతున్న ప్రదర్శకులను చెదరగొట్టడానికి వెళ్ళిన పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య పోరాటం జరిగింది. ఈ ప్రదేశానికి అదనపు పోలీసు దళాలు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి.

రవీంద్రనాథ్ పరిస్థితి

బలహీనంగా వున్నట్లు వెల్లడి

హైదరాబాద్ జనవరి 21 : తెలంగాణా రక్షణ హక్కుకొరకై నిరాహార వ్రతం కొనసాగిస్తున్న శ్రీ రవీంద్రనాథ్ ఆరోగ్య నేడు నిరాహారదీక్ష మొదలెట్టిన 14 వ రోజువారు 'బలహీనం'గా వున్నదని ఖమ్మంనుంచి అందిన వర్తమానం తెలుపుతున్నది. నేడు తెలుపబడ్డ వుప విద్యా సంస్థలన్నీ కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం మూసివేయబడి వున్నాయి. విద్యార్థులంతా రోడ్లే నిరాహారదీక్షలు చేస్తున్నారు. తెలంగాణా మంత్రులెవరూ తమను కలుసుకుని తమ హక్కులపై హామీలు యివ్వవలసిన తాము ప్రదర్శనలు కొనసాగిస్తామని విద్యార్థి నాయకులు విశేషరులకు చెప్పారు. నగరంలో పరిస్థితి ప్రశాంతంగానే వుంది.

అలహాబాద్ పవర్‌హౌస్‌లో ఘోరప్రమాదం: ఇంజినీర్ మృతి

సూపర్‌వైజర్‌కి తీవ్రమైన గాయాలు: స్విచ్ వేయడంలో పొరపాటు ఫలితం

అలహాబాద్, జనవరి 21:

అలహాబాద్ 'పవర్ హౌస్'లో జరిగిన ఘోరప్రమాదంలో అసిస్టెంట్ ఇంజినీర్ దుర్మరణం పాలైనాడు. మరొక సూపర్‌వైజర్‌కి శరీరమంతా కాలి తీవ్రమైన గాయాలు అయినాయి.

పవర్‌హౌస్‌లో ఒక స్విచ్ వేయటానికి పూర్తుగా మరొక స్విచ్ వేయటం వల్ల యీ ప్రమాదం జరిగింది. స్విచ్ యింజినీర్ విద్యుత్ దాహాతంలో కాలిపోయి మరణించాడు. ఈ అన్ని ప్రమాదం తర్వాత అలహాబాద్ నగరమంతా విద్యుత్ సరఫరాయి బంద్ అయిపోయింది. మధ్యాహ్నం ఒంటిగంటదాకా యిది పునరుద్ధరింపబడలేదు.

57 సం.ల స్విచ్ యింజినీర్ హెచ్. డి. పాల్ రిటైర్డ్ డాం నుంచి వచ్చే పవర్ సప్లయిని నిలిపివేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది అని పవర్ హౌస్ యింజినీర్ ఏ. పి. మిట్టాల్ చెప్పారు.

పి.టి.ఐ. విలేకరి యీ ప్రమాదస్థలాన్ని చూశారు. శ్రీ పాల్ శరీరం కాలి బొగ్గు అయి పడివున్నది. స్విచ్ గేర్ పూర్తి గదిపూర్తిగా ఉద్దమై పోయింది.

పిటి మంటలను ఆర్పడానికి గంటసేపు 6 ఇంజిన్‌లు నిర్విరామం కృషి చేశాయి.

పవర్ హౌస్‌లో అన్ని ప్రమాదం సంభవించిన తక్షణమే సిబ్బంది యీవత్తు బయటికి పారిపోయారు.

మృతుడు శ్రీ పాల్ అందరికన్నా సీనియర్ స్విచ్ ఇంజనీరు. ఈ ఏడాది జూన్‌లో రిటైర్ కానున్నాడు. శ్రీ శుక్లా (సూపర్‌వైజర్) అను వ్యక్తిలో మొహమంతా గాయాలతో ఉన్నారు. హెచ్చరించింది.

ఉమ్మడ్ సగర్ కాల్పుపై విచారణ

హైదరాబాద్, జనవరి 21 :

నిన్న ఉమ్మడ్ సగర్‌లో జరిగిన పోలీసు కాల్పుల సంఘటన పై జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం.వి. రంగారావు దర్యాప్తు జరపనున్నారు.

[illegible] కాల్పులు జరిపి [illegible] ఇద్దరు [illegible] సంఘటనలో [illegible] పోలీసులు [illegible]

జనసంఘ్ మత తత్వ ధోరణి

దేశ సమైక్యతకు తీవ్ర భంగకరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 21

జనసంఘ్ దేశంలో మత తత్వ ధోరణిని రెచ్చగొడుతున్నదని, ఈ ఎద్దుత దేశపు సైక్యతను భంగం చేసి, చివరకు సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ హెచ్చరించారు.

సుమారు 50 వేల మంది పోగైన ఎన్నికల సభలో శ్రీమతి గాంధీ ప్రసంగిస్తూ, జనసంఘం తీవ్రంగా విమర్శించారు. "ప్రతి సారి ఈ దేశాన్ని కొంతమంది మతోన్మాదులు ఇలా ఎందుకు ఇబ్బందుల పెడుతుంది? దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి, అందరికీ స్వాతంత్ర్యం, సమానత్వం, స్వాతంత్ర్యం [illegible] తర్వాత ఈ జనసంఘం రంగంలో [illegible] అన్నారు.

[illegible] వ్యవస్థను చేసి [illegible] వారణాసి గాంధీ వాత్సల్య దాగివుందని, స్వర్గీయ [illegible] నెహ్రూ, ఇతర జాతీయ నాయకులు విమర్శించినది జనసంఘ్ మాత్రమేనని అని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం శ్రీమతి గాంధీ ప్రస్తావిస్తూ, ఈ సర్వ మాటిమాటికి మారి [illegible], 1942 సమ్మెలో మన జాతీయ నాయకులు బ్రిటిష్ ప్రభుత్వానికి సహకరించారని అన్నారు.

కాంగ్రెస్ మాత్రమే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిర్మాణ [illegible] అధికారం లోకి రావలసిన అవసరం ఉందని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు దానివో ప్రజల సంక్షేమం సుదూర లక్ష్యం గాక దగ్గర అన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక

న్యూఢిల్లీ, జనవరి 21 : సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్. సి.) నియోజకవర్గం నుంచి ఫిబ్రవరి 17 వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఉప ఎన్నిక జరగనున్నది.

శ్రీ వి. రామారావు మృతివల్ల ఈ ఉప ఎన్నిక జరుగుతోంది.

నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ జనవరి 23. నామినేషన్ల పరిశీలన 24, ఉప సంహరణకు గడువు తేదీ జనవరి 27.

(యు. ఎస్. ఐ.)

అరెస్టు అయిన విద్యార్థులు

నేడు పోలీసులు అరెస్టు చేసిన విద్యార్థులలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం జనరల్ కార్యదర్శి శ్రీ మల్లిఖార్జున్, శ్రీ శ్రీధరరెడ్డి, శ్రీ పుల్లారెడ్డి, శ్రీ వీరన్న ప్రత్యేక తెలంగాణను కోరుతున్న విద్యార్థి సంఘం నాయకులు వున్నారు. (యు. ఎస్. ఐ)

మంత్రుల పరామర్శ

జనసంఘం రాష్ట్ర మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణా ప్రాంతీయ

(మిగతా 2వ పేజీలో)

మైసూర్ అసెంబ్లీలో గందరగోళం

మైసూరు, జనవరి 21:

నేడు మైసూరు అసెంబ్లీలో గందరగోళం చెలరేగి సభ నభవాతి 30 నిమిషాలు సభ వాయిదా వేయవలసి వచ్చింది.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తి కాకుండా గందరగోళం ప్రారంభమైంది. ఇద్దరు పెద్ద కేసుల మధ్య స్పీకర్ ఎస్.ఆర్. కొలివాడ్ సభను తరగంట వాయిదా వేశారు.

ఎస్.ఎస్.పి. సభ్యుడైన శ్రీ అనిల్‌నయిలు 309వ నిబంధన క్రింద తోజంతానిని పోలీసు కాల్పుల ఇద్దరు [illegible] సభ్యులు సభ ఎదిరి వెళ్ళడమే కాకుండా [illegible] పోడియం వద్దకు [illegible] ఎదిరి [illegible] పోలీసు దళాలు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి.

[illegible] సభ్యులు [illegible] తిరిగి సభ [illegible] ప్రారంభించారు. అయితే అల్లరి ఎస్. ఎస్. పి. సభ్యులు అసెంబ్లీ సభ్యులు [illegible] ఉపముఖ్యమంత్రి [illegible] ప్రారంభించారు.

అయితే సభాపతి యీ రెచ్చగొడుతూ అసంతృప్తి ప్రకటించి, సభ్యులు కూర్చుని [illegible] ఎదిరి [illegible] పోలీసు దళాలు [illegible] సభ్యులు [illegible] కూడా [illegible] తిరిగి సభాపతి [illegible] సభ [illegible] లేదు. నినాదాలు ప్రారంభించారు. అసలు అల్లరి ఎస్. ఎస్. పి. సభ్యులు అసెంబ్లీ సభ్యులు [illegible] ఉపముఖ్యమంత్రి [illegible] ప్రారంభించారు.

[illegible] సభ్యులు [illegible] ఉపముఖ్యమంత్రి శ్రీ ఎం.వి. రంగారావు [illegible] ప్రకటించారు.

[illegible] సభ్యులు [illegible] ఎస్. ఎస్. పి. సభ్యులు [illegible] సభ్యులు [illegible] సభ్యులు [illegible]

దక్షిణ మధ్య రైల్వే

సవరణ

19—1—1969 ఆంధ్ర పత్రికలో 2 వ పేజీలో ప్రకటించిన టెండరునోటీసు 7 వ పేరాలో టెండర్లు తెరువబడు సమయము 17—2—1969 మ. 3 గంటలుగా ప్రకటించబడినది. దానిని మ.3—30 గంటలుగ సవరించుకొన గలరు.

డివిజనల్ సూపరింటెండెంట్

(వె...)

మద్రాస్ VII అసిస్టెంట్ సిటీ సివిల్ కోర్టు

O. S. No. 1054/1968

వాది: ఎస్. డి. సి. రామలింగం, సోల్ ప్రొప్రయిటర్, శ్రీకుమరన్ టెక్స్టయిల్స్, 20/4, గోడౌన్ వీధి, మద్రాస్—1.

ప్రతివాదులు: (1) లక్ష్మీ టెక్స్టయిల్స్ (పార్టనర్‌షిప్ ఫర్మ్) (2) కావలి సుబ్రమణియం (3) ఎన్. నాగేశ్వరరావు, నెల్లూరు.

ప్రతివాదులనుండి రు. 1378 92 రాబట్టుకొనుటకై వాది దాఖలుచేసిన పై దావా పై కోర్టులో 30—1—1969 తేది మ॥ 11 గంటలకు విచారణకు తీసికొనబడ్డను. ఆదినం ప్రతివాదులు కోర్టుకు హాజరుకానిచో, దావా ఎక్సుపార్టీగా తీర్మానింపబడును.

ఉదయరాజ్ గులేచా,
వాది తరపు అడ్వకేటు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

ఈ యూనివర్శిటీ పరీక్షలకు పాఠ్య పుస్తకములుగాను లేక రెఫరెన్స్ పుస్తకములుగాను తమ గ్రంథములు నిర్ణయించుటకై అర్హులగు గోరు గ్రంథకర్తలు మరియు ప్రచురణకర్తలు తేది 30 ఏప్రిల్ 1969 వరకే మించకుండా, రిజిస్ట్రార్, ఎస్. వి. యూనివర్శిటీ, తిరుపతి వారికి తమ ప్రచురణలు చేరునట్లు పంపవలెను.

ఈ విషయములో అనుసరింపదగు నిబంధనల కాపీలను, దరఖాస్తుపైన రిజిస్ట్రార్ నుండి పొందవచ్చును. ఇందుకై తమ దరఖాస్తుతో స్వంత అడ్రసు మరియు తగినంత స్టాంపులు గల కవరును జతపర్చి పంపవలెను.

యూనివర్శిటీ ఆఫీసు, తిరుపతి
తే 15.1.69 } తే. వి. వి. సుబ్బరాజు, రిజిస్ట్రార్.

నోటీసు

సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, కందుకూరు
తే 17—12—1968 ది.

నెల్లూరుజిల్లా, కందుకూరు తాలూకా కొత్తపేట గ్రామకాపురస్థుడు సవని శీతారామయ్య గారి కుమారుడు వెంకటేశ్వర్లు తన జీవితావసరం తన జాయింటు కుటుంబము తాలూకు స్థిరాస్తులన్ను, తన మేనల్లుడు, దొడ్డపాడం కూరు శ్రీ హరిరావుకు కేటాయించబడి రహదారినికి దే స్థిరాస్తులనున్ను. మామూలు ప్రకారంగా గల్గు తన సోదరుడు వవని అనంతపద్మనాభ రావు పిలవకుండా స్వాధీనములో వుంచుకొని సాగు చేయుచున్నందుగా వచ్చిన ఫలితములో నుండి సర్కారు శిస్తులు పోగా నిల్వఫలసాయములో సదరు శ్రీ హరిరావుకు కేటాయించిన భూముల ఫలసాయమును వాని పోషణకుగాను వానిని పోషించుచుండు పొందుమాలె కొండయ్యకి చెందవలయవలసినదిగానున్నూ, తన వాటాకు రావడే పెట్ట భూముల అయిదేళ్ల నుండి సంవత్సరం 1కి రు. 6 1/-చొ॥ ద్రవ్యమునున్ను, గంగమ్మ చేసు అనేమాగాణి భూమిలో తన వాటాభూమియందు ఫలించే నికర ధాన్యమునున్ను తనభార్య జీవితాంతము వరకూ ప్రతి సంవత్సరం మార్చినెల తే30 ది తన భార్యకు సదరు అనంతపద్మనాభరావు వెళ్లించవలసినదిగానున్ను కొత్తపేటలో గాని మూడవరంలోగాని రెండుగదుల యింటిని నిర్మించి తన భార్య కాపురం పుండుటకు మాత్రము స్వాధీనం చేయవలసినట్లున్ను తన వాటా అస్తి అంతేజేసుండి కేటించిన అయిదేజేసు తన సోదరుడు అనంతపద్మనాభరావు తన అయిదేజేసు చేర్చి బాకీలు చెల్లించవలసినదిగానున్ను, అట్లు లోకుల రుణములు తీరినిచో తనయొక్క తన సోదరునియొక్క జాయింటు స్థిరాస్తులలో రుణములకు సరిపోవు స్థిరాస్తిని అనంతపద్మనాభరావు లోకులు లగు ఎక్కువుంని రుణములు చెల్లించవలసినదిగానున్ను, తన మేనల్లుడు శ్రీ హరిరావుకు కేటాయించిన ఆస్తులను అతను 21 సంవత్సరముల వయస్సు దాటిన పిదప దాన విక్రయాధికారములు గలిగి అనుభవించుకోవలసినట్లున్ను, కేటించిన తన వాటా ఆస్తులకు తన సోదరుడు అనంత పద్మనాభరావున్ను మేనల్లుడు శ్రీహరిరావున్ను సమాన హక్కులు గలిగి వుండుటలాగానున్ను తన భార్య జీవితానంతరం తన తాలూకు స్థిర చరాస్తులను తన భార్య నివశించుటకు ఏర్పరచబడే యింటిలో సవి శ్రీహరిరావు దాన విక్రయాధికార హక్కులతో అనుభవించుకోవలసి నట్లుగ్గ వగైరా షరతులతో తే 11-5-1968 దిన ఒక విలునామాను వ్రాయించి యిచ్చి, తే 22-5-1968 దిన సదరు వెంకటేశ్వర్లు మరణించునట్లు చెప్పుచూ సదరు విలునామాను రిజిస్టరు నిమిత్తమై ఆలని సోదరుడు వవని అనంత పద్మనాభ రావు తే 16—12—1968 దిన ఈ ఆఫీసులో దాఖలు చేసివున్నాడు. సదరు విలు పిల్లు పుత్పత్తి విషయమై తే 26—1—1969 దిన పగలు 11 గంటలకు లూ ఆఫీసులో విచారణ జరుపబడును. గనుక సదరు విలునకు ఆక్షేపించువారు విచారణ రోజున తమ సాక్షి సాధనములతోటి లూ ఆఫీసులో హాజరై తమ ఆక్షేపణలను తెల్పుకొనవచ్చును. లేనిపక్షమున సమ్మతులు జారీ చేయుంచవలసినవో విచారణ లేదికి పది రోజులముందుగా లూ ఆఫీసు నుండి సమ్మతులు జారీ చేయుంచుటకు చర్యలు తీసుకొనవచ్చును.

(సం. జి. సింహాచలం దినాయుడు B.A.)
సబ్ రిజిస్ట్రారు.

సబ్ రిజిస్ట్రారు ఆఫీసు,
కందుకూరు. తేది 17-12-1968.

పొగాకు బోర్డు ఏర్పాటు సంకల్పం

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య వివరణ

స్వకీయ విలేఖరి — ఒంగోలు, జనవరి 21

పొగాకు పండించే రైతుల వ్యాపారుల సాధక బాధకాలు ప్రభుత్వానికి తెలుసునని, కాఫీ బోర్డువలె పొగాకు బోర్డును ఏర్పాటు చేయ సంకల్పించడం జరిగిందని కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య త్రోవగుంటలో జరిగిన సమావేశంలో నిన్న పేర్కొన్నారు

ఇక్కడికి మూడు మైళ్ల దూరంలో గల త్రోవగుంటలో జరిగిన సమావేశానికి ఒంగోలు తాలూకాలోని పొగాకు రైతులు, వర్తకులు సుమారు మంది హాజరయినారు.

పొగాకు పరిశ్రమకు సంబంధించినవారు యావజ్జనాల పరి రక్షణను పెంపుదలకు యీ బోర్డు ఏర్పడుతున్నట్లు మంత్రి విశదీకరించారు.

ఈ విషయంలో వాణిజ్య శాఖవారు మిగతా శాఖల వారు సాధ్యమైనన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతుల వద్ద వ్యాపారుల వద్ద గల పొగాకునిల్వల నిడుదలకు, విదేశీమార్కెటు కోసం వారు పని చేస్తున్నారు.

అయితే రైతులు పటిష్ఠమైన సంఘంగా రూపొందాలి.

తమ సాధక బాధకాలను ముక్తకంటంతో ప్రభుత్వానికి విన్నవించాలి. అప్పుడే వారి సమస్యలు త్వరితంగా పరిష్కార మవుతాయి. అని శ్రీ రఘురామయ్య చెప్పారు.

ఒక పర్యాయం గుంటూరు వెళ్లి పొగాకు రైతులకు, వర్తకులకు తాను చేయగలిగింది చేయవలసిందిగా కేంద్ర మంత్రి శ్రీ దినేష్ సింగ్‌ను తాను కోరడం జరిగిందని కూడా ఆయన చెప్పారు. త్వరలోనే ఆయన పర్యటించగలరన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కొంగరజగ్గయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ధారా రామనాథ శాస్త్రి స్వాగత పత్రం సమర్పించారు.

శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ గోగినేని కనకయ్య, శాసన సభ్యుడు శ్రీ వి.సి. కేశవరావు, శ్రీ బాచిన సుబ్బారావు, శ్రీబత్తుల సత్య నారాయణ, శ్రీ బండ్లమూడి సుబ్బయ్య, శ్రీ జి. టి. డి. రామచంద్రరావు, శ్రీ బి. రామకృష్ణ రెడ్డిలు రైతుల వద్ద వ్యాపారులవద్ద వస్తు తంగల నిల్వలవిడుదలకు తగినమార్కెట్ కావాలని, వచ్చే పంటలకు సరసమైన ధర కావాలని విజ్ఞప్తి చేశారు. పొగాకు ఎగుమతిపై ప్రతి సంవత్సరం కేంద్రానికి 250 కోట్లకు పైగా ఆదాయం అభిస్తున్నదన్నారు. ఎగుమతుల మొత్తంలో 80 శాతం గుంటూరు జిల్లా నుంచి జరుగుతున్నదన్నారు.



ఆకోబలు మలంవారి చెరువు పునరుద్ధరణ శంకుస్థాపన సందర్భంలో చెరువు ప్రాశస్త్యమును గురించి ఇంజనీర్లు మంత్రులకు వివరిస్తున్న స్పుడు తీసిన ఫొటో.

అన్నాదురైకి కాన్సర్ తిరగబెట్టిన సూచన

రాష్ట్ర ఆరోగ్యమంత్రి ప్రకటన

మద్రాసు, జనవరి 21: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై శరీరంలో కనిపించిన కొన్ని చిహ్నాలవల్ల శరీరంలో స్వల్ప భాగంలో మళ్ళీ పుట్టకురుపు వ్యాధి వచ్చే సూచనలు కలవనడానికి అవకాశం కలదని రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి శ్రీ పాలిక్‌పాషా నేడిక్కడచెప్పారు.

శ్రీ అన్నాదురైని పరీక్షిస్తున్న వైద్యులు ఈ చిహ్నాలను గురించి ఆందోళన వ్యక్తం చేశారని కూడా ఆయన తెలిపారు. వారు అన్నాదురైని పరీక్షించి మరి కొందరి నిపుణుల అభిప్రాయాలను తెలుసుకోవాలని భావించారని దాని ప్రకారం నేడు బొంబాయికి చెందిన డాక్టర్లు జె. సి. పేమాస్టర్, డి. జె.జెస్సావాలా ఆయనను పరీక్షించారని చెప్పారు.

ముఖ్యమంత్రి పరిస్థితి సంతృప్తి కరంగానే వున్నదన్నారు. బొంబాయినుంచివచ్చిన డాక్టర్లు నేటి మధ్యాహ్నం బొంబాయికి తిరిగి వెళ్లారు.

ఈ ఇద్దరు డాక్టర్లు తాలా స్మారక కాన్సర్ చికిత్సాలయానికి చెందినవారు. వీరు అన్నాదురై ఆరోగ్యాన్ని పరీక్షించి తమ అభిప్రాయాలను మద్రాసు వైద్య నిపుణుల బృందానికి తెలియజేశారు.

అమెరికన్ సర్జన్ డాక్టర్ మిల్లర్ లేదు ఉదయం ఇక్కడకు రాగానే శ్రీ అన్నాదురైని పరీక్షిస్తారు. ఆ తర్వాత అన్నాదురైకు పుట్టకురుపు వ్యాధి తిరగబెట్టిందీ లేనిదీ నిర్ధారణ చేసి ఆయనకు అవసరమైన చికిత్సను గురించి చికిత్స జరిగే ప్రదేశాన్ని గురించి నిర్ణయిస్తారని తెలుస్తోంది.

తక్కువరకం పొగాకు నిల్వలకు విముక్తి

స్పెయిన్‌కు 'వస్తు మార్పిడి' పద్ధతి

కోటిన్నర రూ॥లు విలువ సరకు అమ్మకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: తక్కువస్థాయి వర్జీనియా పొగాకు నిల్వలలో ఇంతవరకు అమ్మకం కాకుండా వున్న మొత్తమంతా ఒక నెలలోనే చెలామణి అయిపోనున్నది.

స్పెయిన్‌లోని ఒక వ్యాపార సంస్థతో భారత ప్రభుత్వం వస్తు మార్పిడి ఏర్పాటు చేసుకున్న ఫలితంగా ఈ నిల్వలు మొత్తం బాగా కానున్నాయి. స్పెయిన్ ఈ అమ్ముడు కాని మొత్తం తక్కువ రకం పొగాకును తీసుకుని దీనికి బదులుగా మన దేశంలో తయారు కాని దిగుమతి చేసుకోబడుతున్న రసాయనాలను పంపుతుంది. పొగాకు ఎగుమతి, ఈ ద్రవ్యాల దిగుమతి విలువ సరిసమానం.

స్పెయిన్ సంస్థ ఈ పొగాకును మార్కెట్ చెయ్యడానికి కొనాలి అనుకున్నది. ఈ నిల్వల విలువ 1.5 కోట్ల రూపాయలుంటుంది అని సుమారు అంచనా.

పొగాకు వర్తకులు, ఉత్పత్తిదారులు గత మాసం కేంద్ర వాణిజ్యమంత్రిని కలుసుకుని ఈ నిల్వల విషయమై విజ్ఞప్తి చేయక తరిమిలా వాణిజ్యమంత్రిత్వ శాఖ ప్రాతినిధ్యం గుంటూరు వచ్చి పరిస్థితులను అవగాహన చేసుకున్న తరిమిలా ప్రకటన జరిగింది. పోతే ఉత్తమ రకం పొగాకు నాటు పొగాకు విషయంలో ఈ ఆవస్థ లేదు.

పోయినేడాదికన్నా ఈ ఏడు చాలా హెచ్చు పంట లభ్యం కాగలదని తెలుస్తోంది.

పారిస్ చర్చల సాఫల్యానికై కృషి

అమెరికా ప్రతినిధి కాబట్ లాడ్జి ప్రకటన

పారిస్, జనవరి 21: వియత్నాం శాంతి చర్చలకు తొత్తగా నియామితులైన అమెరికా ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ హెన్రి కాబట్ లాడ్జి మొన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

పారిస్ చర్చలు సఫలం కావడానికి తాను శక్తివంచనలేకుండా కృషి చేయగలనని శ్రీ లాడ్జి ఒక ప్రకటనలో హామీ యిచ్చారు.

శ్రీ లాడ్జి నివాసాలయంలో దిగగానే పత్రికలవారితో మాట్లాడుతూ, పారిస్ చర్చలు విశేష ప్రాధాన్యం కలవని చర్చల సాఫల్యానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

కాబట్ లాడ్జి రోగడ సైగాన్‌లో అమెరికా రాయబారిగా పని చేశారు. సైగాన్ నాయకులతో ఈయనకు మైత్రి సంబంధాలు వున్నాయి.

లాడ్జికి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చిన వారిలో సైగాన్ ప్రతినిధి వర్గ నాయకుడు ఫామ్‌డాంగ్‌లాన్ ఇతర సభ్యులు వున్నారు.

అమెరికా ప్రతినిధివర్గ ఉప నాయకుడు శ్రీ లారెన్స్ వాల్షే మొన్న ఉదయానికే పారిస్ చేరుకున్నారు.

ఆంధ్ర సిమెంటు కంపెనీలో దొంగతనం

11 వేల నగదు చోరి

విజయవాడ, జనవరి 21: నిన్నరాత్రి లుక్కుడి నిడుంటు కంపెనీలో దొంగలుపడి క్యాష్‌కీపర్ గదిలోని 11 వేల రూపాయలుగల 'క్యాష్‌పెట్టె' దొంగలించుకుపోయినట్లు తెలియవచ్చింది.

క్యాష్‌కీపర్‌గల పైకప్పు సిమెంటు రేకు ఊడి కొంత దొంగలు గదిలో ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ విషయం పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజధానిలో లాఠీచార్జి

(1వ పేజీ తరువాయి)

సంఘం అధ్యక్షులు శ్రీ జి. చొక్కారావు మరి ఉస్మానియా అనుబంధితో విద్యార్థులను చెదురుస్తున్నారు.

విద్యార్థుల రాళ్లకు గాయపడిన పోలీసులు కూడా ఉస్మానియాలో బాలురు కూడా.

ఆరోగ్యమంత్రి శ్రీ బి. వి. రాజారావు ఆరు

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం అమలులో జాప్యం

కొన్ని దేశాల వైఖరిపై రష్యా విమర్శ

మాస్కో, జనవరి 21:

అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందం అమలులోకి రావటాన్ని ఆలస్యం చేసేందుకు ప్రయత్నించే దేశాలను సోవియట్ యూనియన్ నిన్న విమర్శించింది.

సోవియట్ విదేశాంగ కార్యాలయం పత్రికా విషయాల విభాగం అధిపతి శ్రీ లియొనిడ్ జమ్యాతిన్, విలేకరులగోష్ఠిలో చేసిన ప్రకటనలో పై విమర్శ వ్యక్తంఅయింది.

సాధారణ, సంపూర్ణ నిరాయుధీకరణ జరగాలన్న సోవియట్ యూనియన్ దృఢ నిశ్చయం, రక్షణసాధనంతోసహా, అణ్వస్త్ర వాహక సాధనాలను పరిమితం చేసుకొని, క్రమంగా తగ్గించుకొంటుకుగాను అమెరికా ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించుటకు సంసిద్ధత, యీ ప్రకటనలో పునరుద్ఘాటించటం జరిగింది.

గత సెప్టెంబరులో అణ్వస్త్రరహిత రాజ్యాల సమావేశం ఫలితాలపై జరిగిన చర్చల అవకాశం తీసుకొని, అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందం అమలు, నిరాయుధీకరణ సమస్యల పరిష్కారం క్లిష్టం అయేటట్టు చేసే ప్రతిపాదనను గత సమావేశంలో సమితి సర్వసభ్య సమావేశంలో కొన్ని దేశాలు చేసినవని సోవియట్ ప్రభుత్వ ప్రకటన విమర్శించింది.

అత్యధిక శక్తివంతమైన మారణాయుధాల వ్యాప్తిని అరికట్టుటకు ఉద్దేశించిన అణ్వస్త్రవ్యాప్తినిరోధ ఒప్పందాన్ని ఎవ్వరినీ ఆటంకపరచనీయరాదు అని సోవియట్ ప్రకటన పేర్కొన్నది.

83 దేశాలచే సంతకం

న్యూఢిల్లీ, జనవరి 21: అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం మీద ఇంతవరకు 83 దేశాలు సంతకం చేశాయి. వీటిలో బ్రిటన్, నైజీరియా, బర్మాండ్‌లు ఒప్పందంపై తమ ప్రభుత్వాలు సంతకం చేయడాన్ని ధ్రువీకరించాయి.

—o:o—

డి. ఏ. పెంపుకు కాలేజీ టీచర్‌ల 'ధార్నా' నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21 : ఆంధ్ర ప్రదేశ్ కళాశాల అధ్యాపకుల సంఘం యొక్క సమన్వయ మండలివారు రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశం జరుగుతున్నప్పుడు తమ డి. ఏ. పెంపుదల నిమిత్తం రాజధాని నగరంలో ధరణ చెయ్యాలని రాష్ట్రప్రభుత్వోద్యోగులలో సమంగా తమ డి. ఏ. పెంచాలని వీరు కోరుతున్నారు.

4500 మంది కాలేజీ టీచర్లున్నారని, వారి డి. ఏ. పెంపువల్ల ప్రభుత్వానికి 25 లక్షలకన్నా అధికవ్యయం కాదని సమన్వయ మండలి కన్వీనర్ శ్రీ ఎన్. శ్రీధరస్వామి అన్నారు.

పీరందరికీ యు. జి. సి. స్కేళ్లు యిచ్చినప్పటికీ, తమ్మాలంగా అయిన వ్యయంలో 80 శాతం ప్రత్యేక సహాయంగా కేంద్రం యిస్తున్నదని, దీనిఉద్దేశం అప్పటప్పట పెంచబడే డి. ఏ. పెంపుదలను కాలేజీ టీచర్‌లకు కూడా వర్తించాలనేనని ఆయన అన్నారు.

—:o:—

మొవ్వ సమీపాన కారు ప్రమాదం

ఐదుగురికి తీవ్రగాయాలు

బందరు, జనవరి 21 : నిన్న మధ్యాహ్నం మొవ్వ సమీపంలో ఒక టాక్సీ చెట్టుకు గుద్దుకుని ప్రమాదానికి గురిఅయింది. డ్రైవరు సహా ఐదుగురికి తీవ్రగాయాలు తగిలాయి. వారిని ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

గాయపడినవారిలో అన్నాజీరావు అనే మెకానిక్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదనీ, మిగిలినవారికి ప్రమాదం లేదని ఆస్పత్రి వైద్యులు చెప్పారు.

—o:o—

సేవాగ్రామ్ ఆశ్రమ ప్రాధాన్యం

శ్రీమన్నారాయణ్ వివరణ

బొంబాయి, జనవరి 21 : వార్ధా సమీపంలోని గాంధిజీ సేవాగ్రామ్ ఆశ్రమాన్ని గాంధిజీ ఆదర్శాలకు జీవగ్రంథంగా రూపొందిస్తారు.

గాంధిజీ బోధించినరీతులలో జీవితం నడపడానికి దేశవిదేశాల యాత్రికులు, విద్యార్థులు అక్కడ కొద్దిరోజులపాటు ఉండవచ్చు. ఈ పనులను సేవాగ్రామ్ ఆశ్రమసంస్థ అధ్యక్షులు శ్రీ శ్రీమన్నారాయణ్ పేర్కొన్నారు.

—:o:—

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల మహాసభ

విజయవాడ, జనవరి 21 : విజయవాడలో ఈనెల 22, 23 తేదీలలో ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల మహాసభను ప్రకటించిన కార్యక్రమం ప్రకారము ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారని అధ్యక్షుల సంఘం నిన్న ఒక ప్రకటనలో తెల్పింది.

ఇటీవల తాంబరంలో జరిగిన వైమానికుల శిక్షణవిన్యాసాలను ఏర్‌వైస్‌మార్షల్ శ్రీ టి. ఎస్. విర్క్ తనిఖీచేశారు.

రాజధానిలో విద్యాసౌకర్యాలు

19 వ తేదీ ప్రకటనపై ప్రభుత్వ ప్రతినిధి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21 : వచ్చే సంవత్సరం నుంచి ఆంధ్ర రాజధానినగరం హైదరాబాద్‌లో ప్రాంతీయదృష్టి లేకుండా ఇప్పటికన్నా విద్యాసౌకర్యాలు మెరుగుపడతాయని మొన్న అఖిలపక్ష నాయకులు చేసిన ప్రకటనలో ఇట్టి సౌకర్యాలు క్రొత్తగా వెలిసే విద్యాసంస్థలకు వర్తిస్తాయని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న వివరణ ఇచ్చారు.

మొన్న చేసిన ప్రకటనవలన ఇప్పుడు ఉన్న సౌకర్యాలు తెలంగాణా వారికివున్న సంస్థలలో తగ్గిపోవని కొందరిలో దురభిప్రాయం ఏర్పడిందనీ, రాజధానిలో విద్యాసౌకర్యాలు మెరుగుపరచడమే ప్రభుత్వ తాత్పర్యమనీ, క్రొత్తగావచ్చేసంస్థలలోనే ప్రాంతీయ వివక్షత లేకుండా ప్రవేశం పుంటుందనీ ఆయనచెప్పారు.

—oo—

పాకిస్తాన్‌కు జపాన్ సహాయం

30 లక్షల డాలర్లు

న్యూఢిల్లీ, జనవరి 19 : పాకిస్తాన్‌లో పెక్కు అభివృద్ధి పథకాల నిమిత్తం జపాన్ 30 లక్షల డాలర్లు (2.25 కోట్ల రూపాయలు) సహాయంగా యివ్వనున్నదని పాకిస్తాన్ రేడియో గురువారాత్రి ప్రకటించింది.

ఇందులో కొంత వస్తురూపక సహాయంగాను, కొంత ప్రాజెక్టు సహాయంగాను లభ్యమవుతుంది. ఈమేరకు ఒప్పందంపై నిన్న ఇస్లామాబాద్‌లో సంతకాలు జరిగాయి.

జపాన్ సహాయం డక్కా సమీపానగల సహజ వాయుకర్మాగారం, చిటగాంగ్ ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణ, చేపలపట్టే హార్బర్ నిర్మాణానికి ఉపయోగించబడుతుంది.

ఇదిలావుండగా, పాకిస్తాన్ అభివృద్ధి వేగాన్ని కాపాడడానికి, దేశం ఋణాలను 'సమంజసమైన పరిమితి'లో ఉంచడానికి మరింత తెలికక్షరతుల్లో యితోధిక సహాయం సమకూర్చవలసిందని పాకిస్తాన్ ప్రపంచ బ్యాంకును కోరినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది. (యు. ఎన్. ఐ)

—:o:—

శ్రీ వి. బి. రాజు

హైదరాబాద్, జనవరి 21 : రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు హైదరాబాద్‌నుంచి 25 వ తారీఖునాడు ఏలూరు వెళ్తారు. మర్నాడు వినాయింద్రకొలనువద్ద గాంధిస్తూపానికి పునాదిరాయి వేస్తారు. జనవరి 27 వ రాజధానికి తిరిగివస్తారు.

అమెరికా 37 వ అధ్యక్షుడుగా రిచర్డ్ నిక్సన్ పదవీ స్వీకారం

మానవజీవితాన్ని సంపన్నవంతంచేసేకృషిలో సహకారానికి కమ్యూనిస్టు దేశాలకు ఆహ్వానం

శ్రీరిచర్డ్ మిల్‌హౌస్ నిక్సన్ అమెరికా 37 వ అధ్యక్షుడుగా నిన్న ఇక్కడ భారత కాలమానం ప్రకారం 22.46 గంటలకు ఎదవీ ప్రమాణం స్వీకరించారు.

వాషింగ్టన్, జనవరి 21 :

ఇదివరకు ఏ అధ్యక్షుని పదవీస్వీకారోత్సవానికీ జరగని భద్రతా ఏర్పాట్లు శ్రీ నిక్సన్ పదవీస్వీకారానికి జరిగాయి.

శ్రీ నిక్సన్ సాంప్రదాయకమైన 35 పదాలతోకూడిన అధ్యక్షపదవీ ప్రమాణాన్ని వింటూ వల్లించారు.

అమెరికన్ అధ్యక్ష పదవికి శ్రీ నిక్సన్ 8 ఏళ్ళక్రితం పోటీచేసి విఫలురయారు.

శ్రీ నిక్సన్ ప్రమాణస్వీకారానికి ముందుగా శ్రీ స్పిరో ఆగ్న్యూ ఉపాధ్యక్షుడుగా ప్రమాణం స్వీకరించారు.

"నా అధికారాన్ని, శక్తియుక్తులను వివిధ దేశాలమధ్య శాంతిసాధనకొరకు వినియోగించగలను అని అమెరికా అధ్యక్షపదవీ ప్రమాణం స్వీకరించిన కొద్ది నిమిషాల తర్వాత "కేపిటల్ హిల్" నుంచి మాట్లాడుతూ, ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటించారు.

రిపబ్లికన్ ప్రెసిడెంటు శ్రీ నిక్సన్, బైబిలు చేతిలో వుంచుకొని ప్రమాణం స్వీకరించారు.

శ్రీ నిక్సన్ చేసిన ప్రారంభ ప్రసంగం ఇదివరకటి అమెరికన్ అధ్యక్షులు చేసిన ప్రారంభ ప్రసంగాలన్నిటిలోనూ సంక్షిప్తమైనది.

ప్రపంచంలో శాంతికి, దేశంలో సమైక్యతకు కృషి చేయగలమని శ్రీ నిక్సన్ వాగ్దానం చేశారు.



మామూలుగా అమెరికన్ అధ్యక్ష ప్రసంగాలు జరిగే దోరణిలో ఏ నిర్దిష్ట విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించకుండా, ప్రెసిడెంట్ నిక్సన్ సాధారణవిషయాలతోకూడిన ప్రసంగం చేశారు.

వియత్నాం సమస్యను కూడా శ్రీ నిక్సన్ పేర్కొనలేదు. అయితే విదేశాలలో యుద్ధం, దేశంలోపల చీలికలు గురించి చేసిన ప్రస్తావన స్పష్టంగా వున్నది.

ఇజ్రేల్‌కు మద్దతు నిచ్చిందని ఆరబ్ రాజ్యాలభావించేజాన్సన్ ప్రభుత్వంలోలాగిందని నిక్సన్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా వుండగలదని ఆరబ్ రాజ్యాలు భావించటం జరుగుతున్నది. అయితే శ్రీ నిక్సన్ తమ ప్రసంగంలో పశ్చిమాసియానూ కూడా పేర్కొనటం జరుగలేదు.

కాని సర్వులకు సంబంధించిన యీ మాటలను శ్రీ నిక్సన్ అన్నారు : "శాంతిలేనిచోట శాంతికి స్వాగతం ఇవ్వండి, శాంతి అంత సంపన్నంగా లేనిచోట శాంతిని పెంపొందించండి శాంతి లాంఛనికంగా వుంటే, దాన్ని శాశ్వతం చేయండి.

"మనంకోరే శాంతి ఇతరప్రజలపై విజయంకాదు. బాధితులకు ఊరటనుకలిగించే లక్ష్యంతో మనము వ్యతిరేకించినవారి పట్ల ఆదరాభావంతో ప్రపంచంలో అందరు ప్రజలూ అవకాశం కలిగించే లక్ష్యంలో, వారి భవిష్యత్తును వారే స్వయంగా నిర్ణయించుకొనేట్టే ఆశయాలతోకూడిన శాంతిని మనం అన్వేషిస్తున్నాము.

లోగడ ప్రస్తుతం యుద్ధానికి దోహదం చేసిన రాజకీయచర్చ అని తమకు కనిపించిన దీన్ని తొలగించుకొనుటకు ఎన్నికల ప్రచార ఉపన్యాసంలో వారిచ మాటలను ప్రెసిడెంట్ నిక్సన్ తమ ప్రసంగంలో ప్రస్తావించి తరిగి వారారు.

"సరస్వరం ఏమర్కొంటూ పోటీగా మోహరించి నిర్బంధ దళములను ఇప్పుడు నుండ్రగలిగిన దళం చేసుకొంటున్నాము. తన ప్రభుత్వ హయాంలో పరిధి భాగాలకు, మనుతి దిగ సహకరించు, ప్రజల పరస్పర సౌహార్ద వర్తనమును అవకాశం వుండే ప్రమంత వాతావరణంలోనికి క్రమే చేయగలమని అన్ని జాతులకు ప్రకటిస్తున్నాము. నీ ప్రయత్నాలు ఒకే కలిగి జనితులుగా ప్రయత్నమయిన అనేకం వుండని నిశ్చిత ప్రకటనలో పిల్చుటయు ప్రయత్నం చేస్తాము.

ఈ పై మాటలు అమెరికా—సోవియట్ యూనియన్ ఘర్షణలో నిలుచుటకు, అనేక—చైనా ఘర్షణలో సంబంధాలు కూడా సమంగా పట్టగలిగిన లక్ష్యంతో అనేకుల అనేకుల వర్గాలు.

ప్రసంగం వివరాలు

భాగాన్ని తుంచుటకు లేదా అధికారాన్ని విస్తరించుకొనడంలోకాక, మానవ జీవితాన్ని సంపన్నవంతం చేసుకొనడంలో మన ప్రత్యర్థులతో మనం ఆహ్వానిద్దాం.

అమెరికా రాజ్యాంగాన్ని కాపాడేందుకు "భగవంతుని యొక్క, నాదేశ ప్రజలయొక్క సమక్షంలో రాము పదవీ స్వీకార ప్రమాణం తీసుకున్నట్లు శ్రీ నిక్సన్ తెల్పారు.

"ఆ ప్రమాణానికి పవిత్రమైన ఈ దిగువ వాగ్దానాన్ని చేయుస్తున్నాను: రాజ్యాల మధ్య శాంతి సాధనకు నా పదవిని, శక్తిని, ఎవే కాన్ని అంకితంచేస్తాను.

"ప్రతిఘటనకాలం ముగిసి, సమాలోచన శకంలో మనం ఇప్పుడు ప్రవేశిస్తున్నాం అని అధ్యక్ష పదవికి గత సంవత్సరం అగస్టు నెలలో రిపబ్లికన్ పార్టీ నామినేషన్ పొందినప్పుడు తాము చేసిన ప్రకటనను శ్రీ నిక్సన్ ఇప్పుడు పునరుదాటించారు.

"నా హయాంలో సంప్రదింపులకు సమాలోచనలకు సంపూర్ణావకాశాలు ఉంటాయని అన్నిరాజ్యాలకు స్పష్టం చేస్తున్నాను. కోరినంత మాత్రాన శాంతి రాదని, రోజుల కొద్దీ, అవసరమైతే సంవత్సరాలకొద్దీ పోర్పులో జరుగునదిన పురోగతి దృష్టిలో ప్రత్యామ్నాయం లేదనీ నాకు తెలుసు అని ఆయన ప్రకటించారు.

సముద్రగర్భంలో వనరుల అన్వేషణ

సూత్రాలు రూపొందించేందుకు భారత్ సహా 42 దేశాలతో సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 21: సముద్రగర్భ పరిశోధనలకు న్యాయసంబంధమైన సూత్రాలను రూపొందించేందుకు భారత్ సహా 42 సభ్య దేశాలతో ఒక సంఘాన్ని ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసింది.

ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ 23 వ సమావేశంచే ఏర్పాటు చేయబడిన ఈ సంఘం మానవాళి ప్రయోజనానికి సముద్రగర్భ వనరులను వెలికి తీయడానికి సూత్రాలను కూడా నిర్దేశిస్తుంది.

సముద్రగర్భాన్ని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించడం, సముద్ర గర్భపు వనరులనుమానవాళి ప్రయోజనానికై వినియోగించే విషయాన్ని గురించి సమితి సర్వప్రతినిధి సభ 22 వ సమావేశంలో, మాలా సూచనపై మొదట చర్చ జరిగింది.

సముద్రగర్భ అన్వేషణలో ఆసక్తిచూపుతున్న భారత్ ఈ విషయంలో కొన్ని సూత్రాలను సూచిస్తూ ముసాయిదా ప్రకటన సమర్పించింది.

సముద్ర గర్భంలో మాంగనీసు, భాస్వరం వనరులు విస్తారంగా వున్నట్లు, అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్‌వంటి దేశాల సాంకేతిక నిపుణులు కనుగొన్నారు. అయితే ఇంతవరకు వీటిని వాణిజ్య ప్రాతిపదికపై వెలికి తీయడం జరగలేదు.

వాణిజ్య ప్రాతిపదికపై ఈ వనరులను వెలికి తీసే ముందు, సముద్ర వాతావరణం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగింపబడేట్లు చూడడానికి కొన్ని అంతర్జాతీయ సూత్రాలు నిర్దేశించాలని, సముద్ర గర్భం పునః పంపిణీ జరగాలని భారత్, మాల్టా మరికొన్ని దేశాలు ఆతురత చెందుతున్నవి.

ఏదేశంకూడాసముద్రగర్భంపై ఏకచ్ఛత్రాధిపత్యం వినియోగించరాదని భారత్ సూచించింది. సముద్రగర్భ వనరులను వెలికి తీసే యంత్రాంగం అంతర్జాతీయ పరమైనదిగా వుండాలని కూడా సూచించింది.

సమితిలోని మెజారిటీదేశాలు ఈసూత్రాల పట్ల సుముఖత వ్యక్తం చేసినవి. అయితే రెండు అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు మాత్రం ఈ సూత్రాలను రూపొందించే సమస్య ఇప్పట్లో రాదని పేర్కొన్నవి కాని, ఈ వనరులను అన్వేషించడానికి, శాంతియుత ప్రయోజనాలకు సముద్ర వాతావరణం వినియోగాన్ని సూత్రాలను విస్తృతంగా రూపొందించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి అంగీకరించినవి.

వర్తమాన దేశాల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఈ వనరులను వెలికి తీసే అంతర్జాతీయ యంత్రాంగం ఏర్పాటు గురించి పరిశీలించవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శిని సర్వప్రతినిధిసభ కోరింది.

సమితి విజ్ఞాన సంస్థ ఆధ్వర్యాన 1970 నుంచి సముద్ర గర్భ వనరుల అన్వేషణ దశాబ్దిని నాంది పలకాలని తలపెట్టారు.

'సంగీత బాలికకు వీరోచిత అవార్డు'

న్యూఢిల్లీ, జనవరి 21 : ధైర్య సాహసాలలో ఉత్తమ అవార్డును, యోగ్యతాపత్రాన్ని ప్రధాని ఇందిరాగాంధి వద్దనుంచి తీసుకొనే వారిలో 11 సంవత్సరాల ఒరిస్సా బాలిక కూడావున్నది. ఆ బాలిక పేరు స్వర్ణలత. కాలువలో పడిపోయిన 3 సంవత్సరాల బాలను ఈ బాలిక తన ప్రాణాలు లెక్కించి కాపాడింది.

పిల్లల సంక్షేమానికి ఏర్పాటైన ఇండియన్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన అవార్డులు ఈ బాలికతోపాటు మరి 7 గురికి లభ్యమవుతున్నాయి. తతిమ్మా వారి పేర్లు ఇవి: ధరమ్ సింగ్ హిమాచల్ ప్రదేశ్, కుమారి ఎస్. కె. కుట్టిప్పన్ కేరళ, దర్శనదత్త భరాటే మహారాష్ట్ర, ఎస్. నాగరాజ మైసూరు, నిత్యానంద్ మండల్ పశ్చిమ బెంగాల్, ధ్రువ రుద్రా ప.బెంగాల్, కుమారి సంపా ముఖర్జీ ప. బెంగాల్.

ఎన్నికల ప్రచారంలో కొత్త పద్ధతి

ఒక వేదినుంచి 5 గురు అభ్యర్థుల ప్రసంగం

పాట్నా, జనవరి 21 : ఎన్నికల ప్రచారాన్ని శాంతియుతంగా నిర్వహించడంలో అద్వితీయమైన ప్రయోగం ఒకటి మొన్న శుక్రవారం జరిగింది.

పాట్నా పశ్చిమ విద్యోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న తొమ్మిది మంది అభ్యర్థులలో అయిదుగురు ఒకే వేదికపై నుంచి వోటర్లను ఉద్దేశించి ప్రసంగాలు చేశారు.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ సూచన మేరకు వోటర్లు సంఘ సంఘం వారు ఏర్పాటు చేసిన ఎన్నికల వదలో ఈ అభ్యర్థులు మాట్లాడారు. శ్రీ నారాయన్ గయలో ఉన్నందువల్ల సమావేశంలో పాల్గొనలేక పోయారు.

అయిదుగురు అభ్యర్థులు కుత్సితం లేకుండా, వాగరికమైన దోరణిలో విమర్శలు వాదాలు చేశారు. ఆ అయిదుగురు అభ్యర్థుల పేర్లివి :— మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా (బి. కె. డి) డాక్టర్ ఎ. కె. సేన్ (సి.క) డాక్టర్ సర్వదేశ్వర్ ప్రసాద్ (ఎస్. ఎస్. పి) శ్రీ బీజనాథ్ యాదవ్ (ఇం)

కాంగ్రెస్, జనసంఘం, బ్లాక్‌వర్డ్ క్లాస్‌అభ్యర్థులు, ఒక స్వతంత్రుడు సభకు రాలేదు.

ఆంధ్రా యూనివర్శిటీ - నోటిఫికేషన్

ఈ క్రింద తెలియపర్చిన పరీక్షలువాటి తెదులుగా ప్రకటించిన ఆయా తేదీలలో ప్రారంభము కాగలవని ఈ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. ఎం. ఏ., ఎం. కాం., ప్రీవియస్, ఫైనల్ డిగ్రీ పరీక్షలకు హాజరయ్యే ప్రైవేటు అభ్యర్థులందరు వాల్తేరులోని యూనివర్శిటి కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ వద్దనే పరీక్షలు వ్రాయవలెను.

గుంటూరు పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రములో చదువుచున్న అభ్యర్థులన్నుమరియు ఎం. ఏ. (ప్రీవియస్) ఎం. కాం (ప్రీవియస్) ఎం. ఎస్‌సి (ప్రీవియస్) పరీక్షలను 1968లో పి. జి. సెంటర్‌లో వ్రాసి ఫెయిలయినవారు, యిప్పుడు రాబోవు పరీక్షలను గుంటూరు, ఎ. యు. సి, జి. కేంద్రములోనే వ్రాయవలెను.

పరీక్షలకు ప్రవేశమునకు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరు తమ కేంద్రములకుపరీక్షల ప్రారంభమునకు 3 రోజులు ముందుగానే వెళ్లి పదరు కేంద్రముల చీఫ్‌సూపరింటెండెంట్లను సరియైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటు దాఖలుపర్చి తమ హాల్‌టికెట్లను స్వయంగా తీసుకొనవలెను.

డిప్లొమో యిన్ హిందీ. . .	7—4—1969
పి. జి. డిప్లొమో యిన్ సంస్కృతము. . .	9—4—1969
పి.జి. డిప్లొమో యిన్‌అప్లయిడ్ స్టాటిస్టిక్స్. . .	28—4—1969
బి. యిడి. . . .	14—4—1969
ఎం. యిడి. . . .	25—4—1969
ఎం. ఏ., ఎం. కాం. ప్రీవియస్ ఎం. ఎస్ సి. ప్రీవియస్ & ఫైనల్ ఎం.ఎస్‌సి. (టెక్) బి. ఎస్‌సి. (స్పెషల్) బి. ఫార్మ్, బి. యు, బి. టెక్, లా	5—5—1969
ఎం. ఏ., ఎం. కాం ఫైనల్ . . .	10—5—1969
ఎం. ఫార్మ్, ఎం. బి. ఏ, పి. జి. డిప్లొమో యిన్ కో ఆపరేషన్	2—6—1969

హైదరాబాద్ టెలిఫోన్స్

30, 31, 32, 39, 46, 47, 48, 51, 52. 53, 73, 74, 75 లతో ప్రారంభమగు నెంబర్లు తాలూకు టెలిఫోన్ బిల్లులన్నియు పోస్టుద్వారా పంపబడినవి. ఈ బిల్లులు ఇంతవరకు అందకున్నయెడల దయచేసి ఫోన్ నెం. 45678 ను కాంటాక్టుచేసి డూప్లికేటు కాపీలు పొందవలెను. ఈ బిల్లులు 15-2-69వ తారీఖులోగా చెల్లించవలసియున్నది.

సక్రమంగా బిల్లులు చెల్లించటం ద్వారా అసౌకర్యమును దూరం చేయండి.

మేము మీకు ఎక్కువగా సేవ చేయుటకు మాకు సహాయపడండి.

డిస్ట్రిక్ట్ మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాద్-33.

కేంద్ర ఉద్యోగుల జీతంలో విలీనం చేసిన కరువుభత్యం

ఫించన్, గ్రాట్యుయిటీ లెక్కలలో పరిగణన

న్యూఢిల్లీ, జనవరి 21 : ఇటీవల జరిగిన నిర్ణయానుసారంగా కేంద్రప్రభుత్వోద్యోగుల జీతంలో విలీనం చేయబడే కరువుభత్యం భాగమును కరువు వేతనం (డియర్‌నెస్ పే)గా పరిగణించబడి, ఫించను, గ్రాట్యుయిటీల నిమిత్తం జీతంగా లెక్కించటం జరుగుతుంది. జీతంలో కరువుభత్యం విలీనం 1968 డిసెంబరు 1 నుంచి లెక్కగా అమలులోకి వస్తుంది.

ఈ విలీనీకరణ ఫలితంగా వివిధ ఉద్యోగాలకు సంబంధించిన జీతాల స్కేళ్లలోను, కరువు భత్యం లెక్కచేసే ప్రాతిపదికలోను ఎట్టి మార్పు వుండబోదు అని ఆర్థిక మంత్రిత్వశాఖ ఉత్తర్వుద్వారా తెలుస్తున్నది.

ప్రెసిడెంటు ఫండుకు వాటాచెల్లింపుకొరకు "కరువుజీతాన్ని, 1969 ఫిబ్రవరి 1 లగాయతు జీతంగా పరిగణించటం జరుగుతుందని, అంటే 1968 డిసెంబరు 1 నుంచి ప్రెసిడెంటుఫండు వాటా జమాయిలను చెల్లించవలసిన ఉద్యోగుల విషయంలో కన్వెనెన్స్ ఆ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది.

పదోరాపు అలవెన్సులు, ఇంటిఅద్దె అలవెన్సులు నాన్—ప్రాక్టీసింగ్ అలవెన్సులు ప్రత్యేక, వారుమూల ప్రాంతాలు, చలి ప్రదేశాలు వుండే కొండప్రాంతాలకు సంబంధించి అలవెన్సులు నిమిత్తం కూడా డియర్‌నెస్ జీతంగా పరిగణించబడుతుంది.

1969 ఫిబ్రవరి 1వరకు ఆ తర్వాత ప్రారంభం అయే ప్రయాణపు అలవెన్సులు నిమిత్తం కూడా జీతంగా పరిగణిస్తారు గాని, రైళ్లలో మరియు బస్సులకు మాత్రం జీతంగా పరిగణించరు.

అంతే గ్రాట్యుయిటీ వున్న కొన్ని ప్రయోజనాలు ఉద్యోగులకు తొలగే అవకాశం వున్నది. పోలీసుమరు చెల్లింపు తగ్గుతుందని భావిస్తున్నారు. కేంద్రపరి జెలో సంయుక్త సంప్రతింపుల యంత్రాంగం చేసిన నిర్ణయానుసారం, నెలకు రు. 999 వరకు వివిధరకాల జీతాలు పొందే ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేయబడే కరువుభత్యంలో రు. 47 నుంచి రు. 120 వరకు విలీనం చేయబడి డియర్‌నెస్‌పే గా పరిగణించబడుతుంది.

నెలకు రు. 999కి మించి జీతం వస్తున్న ఉద్యోగులకు విలీనం అయే మొత్తం రు.1119 లకు తక్కువగా వుంటుంది.

—o:o—

నిక్సన్‌కు శ్రీమతి గాంధి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 21 : శ్రీరిచర్డ్ నిక్సన్ నాయకత్వంలో భారత్, అమెరికాల మధ్య స్నేహ, సహకార సంబంధాలు కొనసాగుతూ మరింత పటిష్టం కాగలవని తాను విశ్వసిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ నిక్సన్ అధ్యక్ష పదవి స్వీకారోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు.

మీరు అమెరికా అధ్యక్ష పదవిని అధిష్ఠిస్తున్న సుదినమందు భారత ప్రజల తరఫున, ప్రభుత్వం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలను మీలో ఒకరోపిస్తున్నాను.

మీ నాయకత్వంలో మన రెండుదేశాల మధ్య మైత్రి సహకారాలు కొనసాగుతూ మన ప్రజలకు మేలు చేకూరుతాయని నమ్ముతున్నాను. మీకు శుభం చేకూరుగాక అని ప్రధాని గాంధి తమ సందేశంలో పేర్కొన్నారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ 7.00; మ. 1_50, సా.7_00 ఆంగ్లంలో వార్తలు: ఉ. 6_40 8_15; మ. 1_30; సా.6 00; రా.9_00

గురువారం. జనవరి 23

హైదరాబాద్ -ఎ

405.4 మీ

ఉ. 6.30 సందేశములు తరం 6.40 భక్తి లహరి 7.15 సంగీత శిక్షణ 7.30 జనరంజని పాటలు 7.45 సమాజ 7.55 పూర్వముక్తాలు 8.30 జిలేబీలు పాట

మ. 11.45 ప్రభాత పాటశాలలు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 న్యూస్ 1.40 చిత్రపీటి

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 బాలబాలల 7.15 పురాణకాలక్షేపం 7.30 లలిత సంగీతం 8.00 పిలుకోకల పాటలు 8.45 లలిత సంగీతం 9.15 సినిమాపాటలు తరం 10.35 జనరంజని

హైదరాబాద్ బి

కన్న 333.3 మీ

శాతవాహన 322.6 మీ

ఉ. 5.55 భక్తి — 10.35 వరకు

263 మీ

ఉ. 6.30 సందేశములు 6.45 జానపద సంగీత 7.00 విస్పర్ హస్బ్యాండ్

మ. 2.00 శాస్త్రీయ సంగీత 2.20 శాస్త్రీయ సంగీత 2.30 సినిమా సంగీత

రా. 8.00 శాస్త్రీయ సంగీత 8.25 వాద్య సంగీత 9.00 చిత్రపటం 10.00 విస్పర్ హస్బ్యాండ్ 10.30 జనరంజని

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 సందేశములు 6.10 భక్తి రంజని 6.45 భక్తి ముక్తాపిళి 7.10 సంగీత శిక్షణ 7.45 సుబ్బ సంగీత 8.35 వాణి

మ. 11.45 ప్రభాత పాటశాలలు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 పి. పి. ఎస్. కృష్ణారావు 1.40 పద్యములు

సా. 5.30 వీణ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామలక్ష్మి 6.30 చిత్రతరంగిణి 7.15 పంచదినులు 7.45 లలిత సంగీతం 8.25 వాద్య సంగీత 9.15 దేవాలయ 10.35 జనరంజని

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00 సందేశములు 7.00 వాద్య సంగీత 7.30 గానం 8.45 సినిమా పాటలు 10.00 ఆర్. మత్స్యరాజు 10.30 జనరంజని

మ. 12.00 జానపద పాటలు 12.15 వాద్యసంగీత 1.30 భజనలు 1.40 వాద్య సంగీత

రా. 5.30 వాద్య సంగీతం 6.45 భజనలు 8.00 సంగీత రత్నాలు 8.25 లలిత సంగీతం 9.15 సినిమాపాటలు 10.35 జనరంజని

తామర, తీట, గజ్జి

బాధ, మంట, మచ్చలు, చీదర కలిగించగలవు.
మీ చర్మవ్యాధులను శీఘ్రంగా నిరపాయకరంగా
అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్‌తో నివారణ చేసుకొనండి

అమృతాంజన్ డెర్మల్ ఆయింట

గంటల పంచాంగం

శ్రీ శోభకనామ సం. మాఘ శుద్ధ పంచమి 1969 సం. జనవరి 22 బుధవారం
బుధ: పంచమి: రా. 11.55, పూ. భా.: ప. 1.22, వర్జ్యం: రా. 11.08 మొదలు 12.45 వరకు.

1969 సం. జనవరి 23 గురువారం
గురు: షష్ఠి: రా. 12.6, ఉ.భా.: ప. 1.46 వర్జ్యం: రా. 2.23 మొదలు 4.4 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నర్హవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ శోభకనామ సం. మాఘ శుద్ధ పంచమి
బుధవారం

నిక్సన్ ప్రసంగంలో వాస్తవ దృక్పథం

—:o:—

అమెరికా సంయుక్త రాష్ట్రాల 37 వ అధ్యక్షుడుగా శ్రీ రిచర్డ్ నిక్సన్ ఎదిని స్వీకారం చేశారు. అమెరికాలో తిరిగి 40 సంవత్సరాలు ఈ మధ్యన రెండవసారి రిపబ్లికన్ పార్టీ అధికారంలోనికి వచ్చింది. అమెరికాలోని రాజ్యాంగ ధర్మాన్ని ఒట్టి ఆయన సర్వాధికారి అయినా, ఆయన విధానాలను హద్దులలో పెట్టి పద్దే పార్లమెంటు-దానిని కాంగ్రెస్ అంటారు - ఉంది. ఇప్పుడు అమెరికా ఆ పార్లమెంటు లేక కాంగ్రెసులో అవతల పక్షం అయిన డెమొక్రటిక్ పార్టీ మెజారిటీ కలిగి ఉంది. అందువల్ల శ్రీ నిక్సన్ అతి జాగ్రత్తగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు అధ్యక్షుడైనవిని స్వీకరించిన వెంటనే ఆయన చేసిన ప్రారంభ ప్రసంగంలో ఈ జాగ్రత్త అన్నది ఒక్కటేగాక, ప్రపంచ పరిస్థితులను జాగ్రత్తగా ఆకళింపు చేసుకొని, ఆ ఆకళింపునుండి ఉద్భవించిన ప్రశస్తమైన వాస్తవిక దృక్పథాన్ని గూడా ఆయన ప్రదర్శించారు.

అధ్యక్షుడు శ్రీ నిక్సన్ ప్రారంభ ప్రసంగంలో కొట్టవచ్చినట్లు కనిపిస్తున్న విషయం నిరాడంబరత్వం. ఇది మొదటి లక్షణం. రెండవది ఏ రకమైన సిద్ధాంతాన్ని గాని అవలంబించక తన్ను తాను కిట్టుకొనక, ముందు మావుతో, కార్యకారులు కాగల పద్ధతులను ఆయన ఈ సందర్భంలో ప్రదర్శించారు. ఇప్పుడు అనుకున్నపద్ధతిలో ఆ ప్రసంగం సాగకపోవడం గమనార్హమైన విషయం శ్రీ నిక్సన్ తాము అనుసరించగల పద్ధతులను దిజ్మాత్రంగా అయినా స్పష్టంగా సూచించి పోరుకొన్నారు. అంతేగాని అది చేస్తాను, ఇది చేస్తాను అని అనలేదు.

అమెరికా అగ్రతమరాజ్యాలలో ఒకటి. శక్తివంతమైనది గనుక, అప్పుడు అంతర్జాతీయ విధానాలకు, అంతర్జాతీయ విధానాలకు సన్నిహిత అనుసంధానం ఉండాలి. ఇంటిలో ఎట్లా ఉపద్రవరహితమైన స్థితిని నాంఛించడం జరుగుతున్నదో, బయటగూడా అదే విధంగా ఉపద్రవరహితమైన స్థితిని సంప్రయత్నం చేయవలసి ఉంది. శ్రీ నిక్సన్ సిద్ధాంతాలు మొదలైన "శబ్దజ్వాల"ను వ్యక్తం చెయ్యకి, ఉన్న విషయాన్ని ఉన్నట్లు, తాను అనుకుంటున్న పద్ధతిని అనుకున్నట్లు సూచించి వదిలిపెట్టారు. ప్రసంగంలో శాంతికోసం, తిగాదాలు పడుతున్న అమెరికన్లలో సయోధ్య కోసం తాను కృషి జేస్తాను అని ఆయన అన్నప్పుడు, బాహ్యాభ్యంతర శాంతులకు ఉన్న సంస్పర సంబంధం దిగ్మాత్రంగా వ్యక్తం చేయబడుతున్నదని స్పష్టంగా విదితం అవుతున్నది. ఇంటిలో తిగాదాలు పెట్టుకొని బయట తిగాదాలు తీర్చలేము. ఇది అందరికీ తెలిసిన విషయం లాగా కనిపిస్తుంది గాని, దాన్ని తెలిసి అనుసరించడంలో మనిషికి భగవంతుడు ఇచ్చిన ప్రజ్ఞ, ఉన్నజ్ఞ అంతాగూడా అవసరం అవుతుంది. ఎందు చేత అంటే మాటలు చెప్పడం తేలిక, ఆచరించడం కష్టం ఈ విషయాన్ని శ్రీ నిక్సన్ విదంగా గ్రహించారండానికి ఆయన తన ప్రసంగంలో అమెరికాకు పట్టిఉన్నా "శబ్దజ్వరం" బాధను గురించి చెప్పిన మాటలను ఉదహరించవచ్చు.

"ఈ గడచిన కష్టకాలంలో అమెరికా 'శబ్దజ్వరం'తో బాధపడింది. తాను చెప్పగలిగినదాని కంటే ఎక్కువ వాగ్దానాలు చేస్తూ, అందుకోలేని యిక్కడి గూడా నాపులు తెచ్చిపెట్టింది. ఆయిక్కడి లేక తర్కము ఎటువంటిది అంటే దానివల్ల ఆగ్రహాన్ని రెచ్చగొట్టి, దాన్ని ద్వేషంగా మార్చేది, ఇంకా ఎటువంటిదనగా శబ్దాడంబరంతో కూడి, మనుష్యులను ఒప్పించి ఒడిపించే సామర్థ్యం లేనిదై వారిలో ఆశాభావాలు సృష్టించి చెడుతువంటిది" అని అన్న మాటలలో ఒక్క అమెరికాలోనేగాక, సర్వదేశాలలోను ఏడిసి "ఆత్మసంకటం" దక్కిగా వ్యక్తం చేయబడింది. అందుకే శ్రీ నిక్సన్ తమ ప్రసంగంలో "ఆత్మసంకట" స్థితి ప్రసక్తిని తెచ్చి అంతర్ముఖమైన ఆలోచనలలో ఆత్మ విభూతిని సాధించాలని ఉద్ఘోషించారు. అసాధ్యాలైన శశ విషాణాలను పట్టుకోనిగాక, సర్వమానవులకు అవసరమైన అవసరాలను తీర్చడానికి సాధ్యపోతిమైన కార్యక్రమంతో ముందుకు పోవడం అవసరమని ఉద్ఘాటించారు ఆ కార్యక్రమం కూడా అందు బాటులో ఉండేది, ఆచరణ సాధ్యమైన సర్వజన సుఖకర మార్గాలైన ఏవులు జరపాలన్నారు.

ఇవి అన్నీ జరగాలంటే ఇంట, బయట గూడా శాంతి అవసరమన్న విషయాన్ని శ్రీ నిక్సన్ గ్రహించినంతశీఘ్రంగా మరి ఒకరు గ్రహించినట్లు కనిపించదు. శ్రీ నిక్సన్ ప్రారంభ ప్రసంగంలో ఆదినుంచి తుది వరకు ఈ శాంతి ఘోషణం కనిపిస్తుంది. 'ఎప్పుడు శాంతి లేదో అప్పుడు శాంతికి త్యాగం తం ఇద్దాము, ఎప్పుడు శాంతి బలహీనంగా ఉన్నదో అక్కడ దానిని బలపరుద్దాము; ఎప్పుడు శాంతి తాత్కాలికమైనదనిపిస్తున్నదో, అప్పుడు దానికి శాశ్వతత్వాన్ని సమకూరుద్దాము" అని శ్రీ నిక్సన్ అన్నప్పుడు ఆయన ప్రసంగంలో శాంతిని గురించి గాక, అమెరికాలో శాంతి, ప్రశాంతతల అవశ్యకతను గురించి, అందుకు అనుసరించే కార్యక్రమ విధానాన్ని గురించి వివరిస్తున్నారనే అర్థం చెప్పవలసి ఉంటుంది. బయట ప్రపంచంలో పరిస్థితి శాంతికి అభిముఖి అవడం ఇష్టం లేదు. ఈ రెండు కార్యాల సాధనకోసం తన కృషి చేస్తానని, అందరూ తనకు ఈ కృషిలో కలిసి రావాలని కోరారు. ఇది శ్రీ నిక్సన్ ఎదిర్కొన్నన్న వాస్తవ దృక్పథానికి, అహంకారరాహిత్యానికి ప్రథమ నిదర్శనం. ఈ నిదర్శనమే ఆయన అన్న ఈ మాటలలో అత్యంత స్పష్టంగా వివరించబడింది. "మనం ఆత్మ విభూతితో ఒక దేవాలయాన్ని కిట్టాలి. మనం అందరం ఆ దేవాలయానికి తలా ఒక రాయిని దానం చేయాలి. ఆ కిట్టడం ఎట్లా జేయాలి అంటే పొరుగువానికి సహాయం చేసేదిగా, పొరుగువారి కష్టసుఖాలు పట్టించుకొనేదిగా, పొరుగువానికోసం పని చేసేదిగా అది పైకి లేవాలి" ఇది శ్రీ నిక్సన్ ఆశిస్తున్న లక్ష్యం ఈ లక్ష్యాన్ని ఆయన శాంతికి పెన్నిధులు చేశారు ఈ లక్ష్యం ఎట్లా సాధించబడేది ముందు చూడవలసి ఉంది

హైదరాబాదు కాలేజీలో లాఠీచార్జీ

(1 వ పేజీ తరువాయి)

గింపు చేసి దారిలో వచ్చే బస్సుల పీడ, రోడ్డు డిపాలన్నీ రాళ్ళపాలిరారు. కొంతనష్టం జరిగింది. ఒక ఆర్.టి.సి.బస్సు కండక్టర్ గాయపడ్డాడు.

బుధవారం అల్లరి జరిగే సూచనలు ఉన్నాయని పోలీసుల నుంచి వచ్చిన వర్తమానంపై ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరే ఎక్సిస్టింపరాబాద్—విజయవాడ రైలు బయలు దేరలేదు. వార్తా నుంచి కాజీపేట వచ్చే రైలు జమ్మికుంట రైల్వే స్టేషన్ అవుటర్ సిగ్నల్ వద్ద 70 నిముషాలేసేపు ఆపివేయబడింది.

విద్యార్థులు ఇంజన్ ముందు ఉండే పెద్ద రేడియేటర్ పెట్టెలో ఉండే బబ్బులను బద్దలు కొట్టి హార్న్‌పైప్ సంబంధాలను తీసివేశారు. అయితే ప్రయాణికులలో ఎవరికీ గాయాలు తగిలినట్లులేదు. మద్రాసు—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బండి అలారం గొలుసు లాగినందు వల్ల పుదిర స్టేషన్‌లో 3 నిముషాలు, ఖమ్మం స్టేషన్‌లో 7 నిముషాలు, దోర్నకల్ స్టేషన్‌లో 13 నిముషాలు,సంద్రాతివేడులో, మానుకోటల మధ్య 21 నిముషాలు ఆపివేయబడింది.

ఆందోళన కొనసాగింపు

ఉస్మానియా విద్యార్థి సంఘాధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు, జనవరి 21 . తెలంగాణా రక్షణల అమలును కోరుతూ ఒక వర్గం విద్యార్థులు ప్రారంభించిన ఆందోళన కొనసాగుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఆర్. వెంకటరామారెడ్డి ప్రకటించారు.

తమ సమీపంలోని షంషాబాద్ వద్ద నిన్న జరిగిన పోలీసు కాల్పుల గురించి విచారణ జరిపించాలని ఆయన కోరారు.

తెలంగాణా అభ్యర్థులకు సంబంధించి ఏయో నిర్బంధాన్ని సడలించాలనీ తమ కోర్కె విషయం మొన్న జరిగిన ఒప్పందంలో లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

గుంటూరు, విశాఖ, కర్నూలులలో మాదిరి గాంధి మెడికల్ కాలేజికి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనిప్రత్యేక పోస్టులు కూడా కావాలని శ్రీ వెంకటరామారెడ్డి కోరారు.

వాస్కో, జనవరి 20 : మధ్య ప్రాచ్యం సమస్యపై నాలుగు అగ్రరాజ్యాలు చర్చించాలన్న ఫ్రెంచి ప్రతిపాదనకు సోవియెట్ యూనియన్ అంగీకరించింది అని ప్రభుత్వ ప్రతినిధి శ్రీ లియోనిడ్ బ్రాయ్‌టిన్ నేడొక పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

శ్రీ నిక్సన్‌కు స్పష్టంగా కలిగినట్లుతోస్తుంది "ప్రపంచంలో ప్రధాన వర్యాయం ప్రజలంతా శాంతి కోరుతున్నారు. యుద్ధం అంటే నాయకులకు భయం వేస్తున్నది అందుచేత కాలం శాంతికి అనుకూలంగా, అనువుగా ఉంది" అని శ్రీ నిక్సన్ మదింపుచేశారు. అమెరికాలో వ్యక్తిలో ఏర్పడిన ఆత్మసంకట స్థితిలో శాంతి చెడింది. సయుల నాయకులలో యుద్ధం అంటే హడలు పుట్టి శాంతికాంక్ష అధికం అయింది. వీనికి సమన్వయం కుదిర్చి అమెరికాను నడిపించే బాధ్యతను, ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేసే దీక్షయొక్క అవసరాన్ని ఇట్లా నిరూపించి, బాధ్యతను పాలించవలసిన బారాన్ని అమెరికామీద దీక్షతో కృషి చేయవలసిన అవసరాన్ని ప్రపంచం ముందు ఉంచి. ఈ రెండు కార్యాల సాధనకోసం తన కృషి చేస్తానని, అందరూ తనకు ఈ కృషిలో కలిసి రావాలని కోరారు. ఇది శ్రీ నిక్సన్ ఎదిర్కొన్నన్న వాస్తవ దృక్పథానికి, అహంకారరాహిత్యానికి ప్రథమ నిదర్శనం. ఈ నిదర్శనమే ఆయన అన్న ఈ మాటలలో అత్యంత స్పష్టంగా వివరించబడింది. "మనం ఆత్మ విభూతితో ఒక దేవాలయాన్ని కిట్టాలి. మనం అందరం ఆ దేవాలయానికి తలా ఒక రాయిని దానం చేయాలి. ఆ కిట్టడం ఎట్లా జేయాలి అంటే పొరుగువానికి సహాయం చేసేదిగా, పొరుగువారి కష్టసుఖాలు పట్టించుకొనేదిగా, పొరుగువానికోసం పని చేసేదిగా అది పైకి లేవాలి" ఇది శ్రీ నిక్సన్ ఆశిస్తున్న లక్ష్యం ఈ లక్ష్యాన్ని ఆయన శాంతికి పెన్నిధులు చేశారు ఈ లక్ష్యం ఎట్లా సాధించబడేది ముందు చూడవలసి ఉంది

అమెరికా - భారత ఆర్థిక సంబంధాలు

జనవరి 20వ తేదిన శ్రీ రిచర్డ్ నిక్సన్ అమెరికా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. దీనితో గత 8 సంవత్సరాలుగా అమెరికాను పరిపాలించిన డెమొక్రాటిక్ పార్టీ అధికారం అంతమవుతుంది. అంతకు ముందు రిపబ్లికన్ పార్టీ ఎనిమిదినంవత్సరాలు అధికారంలో ఉంది. అప్పుడు అమెరికకు అధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవరు, ఉపాధ్యక్షుడుగా యిప్పుడు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ రిచర్డు నిక్సన్ ఉండేవారు. తరిమిలా 1960 లో జరిగిన ఎన్నికలలో స్వర్గీయ జాన్ కెన్నెడీ శ్రీ నిక్సన్ హోర విజయం సాధించారు. అప్పటి ఓటమితో శ్రీ నిక్సనురాజకీయజీవితం పూర్తయిందని ఎందరో రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడ్డారు. మొన్న 1968 నవంబరులో జరిగిన ఎన్నికలలో శ్రీ నిక్సన్ గెలుపొంది అధ్యక్షుడు కావడం, రాజకీయ తండితులకు ఒక విస్మయం కలుగ జేసింది. శ్రీ నిక్సను విజయం, ఆయన దేశభక్తికీ, పట్టుదలకీ ఆత్మస్థైర్యానికి ప్రజలనిదర్శనం ఎనిమిది సంవత్సరాల రాజకీయ అజ్ఞాతవాసం తరువాత శ్రీ నిక్సన్ ప్రపంచంలో తెల్లా ఆత్యంత శక్తివంతమైన దేశానికి అధ్యక్షులయ్యారు.

అమెరికా ఆర్థిక, రాజకీయ విధానాల మీద ఆధారపడి ప్రపంచ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఎంతో మారుతూ ఉంటాయి. ముఖ్యంగా చెప్పుకోతగ్గది ఆర్థికంగా వెనుకబడ్డ దేశాలకు అమెరికా చేస్తున్న ఆర్థిక ఆపార సహాయం ఒకటి. తమధ్య భారత నాలుగో ప్రణాళిక అంచనాలగురించి మాట్లాడుతూ విదేశీ సహాయానికి సంబంధించినంత మట్టుకు శ్రీ నిక్సన్‌అధ్యక్షపదవి స్వీకరించిన మీమట్ట అవలంభించే విధానాల తరవాత కాని యితమిద్దరూ అంచనా వేయలేమని, ఉపప్రధానమంత్రి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయిగారు పార్లమెంటులో అన్నారు. అనగా మన నాలుగో ప్రణాళిక తుది స్వరూపం అప్పుడుకాని తేలదన్నమాట. ఇదేవిధంగా దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా ఖండాలలోని వెనుకబడ్డ దేశాలన్నీ శ్రీ నిక్సను అనుసరించ బోయే విదేశీ ఆర్థిక సహాయ విధానాలకోసం నిరీక్షిస్తున్నారు. దీనికి ముఖ్యకారణం, ప్రస్తుతం అంతర్జాతీయ, విదేశీ ఆర్థిక సహాయ మొత్తాలలో అమెరికాయే ఎక్కువసహాయం చేస్తూండడమే, ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థికరంగంలో జరగిన అలజడులవల్ల అమెరికా విదేశీ ఆర్థిక సంబంధాలలో ప్రతి ఏటా లోటు రావడంవల్ల, మున్ముందు అమెరికా పెద్దఫాయాలో సహాయం చేయదేమో నన్న శంక వెనుకపడ్డ దేశాలను పట్టుకుని పీడిస్తోంది.

అమెరికాలో రెండే రెండు ప్రధాన రాజకీయ పక్షాలున్నాయి. (1) రిపబ్లికన్ పార్టీ (2) డెమొక్రటిక్ పార్టీ. భారతదేశంలోన్లు డెమొక్రటిక్ పార్టీ. ఉన్నంత సోషలిస్టుభావంతో రిపబ్లికన్ పార్టీ ఉండదని మనదేశంలో ఒక ప్రచారం ఉంది. గత రెండు దశాబ్దాలుగా మనదేశానికి అమెరికా దేశం చేసిన ఆర్థిక సహాయం చూచినా, మిగిలిన ఆర్థిక సంబంధాలు చూచినా, పై ప్రచారం సత్యదూరమని తేలుతుంది. అమెరికావారు వారి పార్టీ అభిప్రాయాలను విదేశాలకు, ముఖ్యంగా మన లాంటి దేశాలకు సంబంధించినంత వరకు అడ్డు తగులనీయరు. అయితే ఒక్కోసారి వారి విధానాలు కొన్నికొన్ని దేశాలకు అంతగా నచ్చకపోవడవల్ల, ఏ దేశం అయినా రెండే విధానాలైనా ప్రపంచంలో అన్ని దేశాలకు యిష్టంగా ఉండేటట్లు రూపొందించడం కలలోని వార్త. మనదేశం 1947 లో స్వతంత్రదేశంగా ప్రపంచంలో అడుగు పెట్టిన నాటినుండి నేటివరకూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా, అమెరికావారు మనకు ఎంతో ఆర్థిక సహాయం చేశారన్నదనిస్పష్టం. ఈ 20 సంవత్సరాలలోనూ అమెరికా దేశంతో మన ఎగుమతి, దిగుమతి వ్యాపారం కూడా భాగా అభివృద్ధి అయింది. 1951—52 వ సంవత్సరంనుంచి మనదేశపు అభివృద్ధికై ప్రణాళిక బద్ధమైన పద్ధతిలో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభమయాయి. నాటినుంచీ అమెరికా అనేక రకాలుగా ఆర్థిక సహాయాన్ని మనదేశానికి చేసింది. అమెరికా పారిశ్రామికవేత్తలు అనేక పరిశ్రమలు స్థాపించారు. గత 20 సంవత్సరాలలోనూ భారత—అమెరికా దేశాలమధ్య ఆర్థిక సంబంధాలకు సింహావలోకనం చేస్తే యిది స్పష్టం కాగలదు.

భారత - అమెరికా దేశాల మధ్య వ్యాపారం

మన దేశంనుంచి అమెరికాకు రిగే ఎగుమతి వస్తువుల మొత్తం విలువ 1951—52లో రూ 132 కోట్ల నుంచి 1965—66 సంవత్సరంనాటికి రూ 150 కోట్ల వరకూ పెరిగింది. అయితే యిదే కాలంలో అమెరికానుంచి దిగుమతి అయే వస్తువుల విలువ మొత్తం రూ 295 కోట్లనుంచి రూ 535 కోట్ల వరకు పెరిగింది. 1966—67, 1967—68 సంవత్సరాలలో ఎగుమతులు, దిగుమతులూ కూడా కొంచెంగా తగ్గాయి. మొత్తంమీద ఎగుమతుల విలువకన్న దిగుమతులు విలువ ఎక్కువవడం వల్ల భారతదేశానికి అమెరికాలో జరిగే వ్యాపారంలో ఎప్పుడూ లోటు వస్తూనే ఉంది. అమెరికానుంచి వచ్చే వస్తువులలో ఆహార ధాన్యాలు ఎక్కువగా ఉండటం, పారిశ్రామిక అభివృద్ధికోసం కావలసిన యంత్రపరికరాలు రావడం ముఖ్యంగా గమనించ తగ్గ విషయం. విదేశీ వ్యాపారంలో భారత దేశానికి అమెరికా అతిముఖ్యమైన దేశంగా రాణిస్తోంది.

ఎగుమతులు

మనదేశంనుంచి అమెరికాకు ఎగుమతిచేసే ముఖ్యమైన వస్తువులు జనవరిలోచేసిన వస్తువులు, జీడిపప్పు, చర్మములు, సుగంధ ద్రవ్యాలు, తేయాకు, చేపలు మొదలైనవి. వీటిలో అగ్రతాంబూలం జనవరిన వస్తువులదే. మొత్తం ఎగుమతులలో నూటికి అరవైశాతం జనవరిన వస్తువులే ఎగుమతి అవుతున్నాయి. ఈ ఎగుమతవుతున్న వస్తువులన్నింటికీ తీవ్రమైన పోటీ రావడంవల్ల, మున్ముందు ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ప్రపంచంలోని దేశాలన్నిటిలోకి ఎక్కువ దిగుమతుల వస్తువులను, పారిశ్రామిక వస్తువులను ఎక్కువగా అమెరికా దిగుమతి చేసుకుంటున్నది. అంచేత భారత దేశం నుంచి ఎగుమతులు బాగా పెరగటానికి అక్కడ అవకాశాలు చాలా ఉన్నాయి. ఎగుమతులను 1967—68 లోని రూ 206 కోట్ల నుంచి అతిత్వరలో రెండు మూడు రెట్లుకి పెంచవలసిన అగత్యం ఎంతయినా ఉంది. దీనికోసం భారత ప్రభుత్వం అనేక రకాల వ్యాపారవిధానాలను రూపొందిస్తున్నారు కూడా.

దిగుమతులు

అమెరికా దేశంనుంచి దిగుమతిఅయ్యే మొత్తం వస్తువుల విలువ 1951—52 లో రూ 295 కోట్ల నుంచి 1965—66 లో రూ 535 కోట్లకు పెరిగింది. ఆ తరువాత 1966—67, 1967—68 సంవత్సరాలలో, రూపాయి మారకపుదేటు మారడం వల్ల దిగుమతుల విలువ పెరిగినట్టు కనిపిస్తోంది గాని, నిజంగా పెరగలేదు. పైగా కొంచెం తగ్గుముఖం పట్టినట్టు కూడా సూచనలు కనపడుతున్నాయి.

ఇంత పెద్ద మొత్తంలో దిగుమతులకు రెండు ముఖ్య కారణాలున్నాయి. (1)మొత్తం దిగుమతులలో సగానికి పైగా ఆహారధాన్యాలుండటం., (2) పారిశ్రామికాభివృద్ధికి కావలసిన యంత్ర పరికరాల అవసరమవటం.

అమెరికా మనదేశానికి అప్పులరూపం లోనూ, గ్రాంటుల రూపంలోనూ యిచ్చిన ఆర్థిక సహాయంతోటే యింత ఎక్కువ దిగుమతులు చేసుకోవడానికి వీలయింది.

ఇటుపైన దిగుమతులు బాగా తగ్గే అవకాశం ఉంది. మన దేశంలో ఆహారఉత్పత్తి పెరిగి స్వయం సమృద్ధం కావటానికి కావలసిన పెంగాలన్నీ యిప్పుడు సమకూడాయి. గత మూడు పంచవర్ష ప్రణాళిక కాలంలోనూ అనేక చిన్నతరహా పెద్దతరహా పరిశ్రమల వర్ధకాలను అమలుజేసి ఉన్నాము. ఆ ప్రాజక్టుల ఆయకట్టులోని భూమిని సేద్యంలోకి తీసుకువచ్చి ఉత్పత్తిని అధికం చేయడానికి యిప్పుడు పథకాలు తయారవుతున్నాయి. కొత్తరకం విత్తనాలవాడకం పెరుగుతుంది. ఎరువులు సమృద్ధిగా దొరకడానికి కొత్త ఎరువుల కర్మాగారాలు నెలకొల్పడం కూడా జరిగింది. పారిశ్రామికంగా కూడా గత రెండు శతాబ్దాలుగా ఎంతో అభివృద్ధి సాగి, గట్టి పునాదులు పడ్డాయి. ఇటుపైన నెలకొల్పే కర్మాగారాలకు కావలసిన యంత్రసామగ్రిని మనదేశంలోనే ఉత్పత్తి చేసుకునే భారీ పరిశ్రమలు నిర్మాణం జరిగింది. ఈ రెండు ముఖ్య కారణాల వల్ల రాబోవు సంవత్సరాలలో దిగుమతులు తగ్గే అవకాశం లేకపోతేదు.

అయితే అంతమాత్రం చేత ఎగుమతుల విషయంలో అశ్రద్ధ పనికిరాదు. లోగడచేసిన అప్పులను తీర్చడానికై ఎక్కువ వస్తువులను ఎగుమతి చేసి, విదేశీ మారకం సంపాదించ వలసిన బాధ్యత ఎంతయినా ఉంది.

అమెరికా అత్యంత భాగ్యవంతమైన దేశం. అమెరికా దేశానికి, అమెరికాప్రజలకి అవసరమయ్యే వస్తువులేవో మాపి, వాటి ఉత్పత్తిని పెంచి, అంతర్జాతీయ పోటీ నిలబడి, మనం ఎగుమతి చేయవలసి ఉంది. దీనికి ప్రభుత్వం ప్రజలు ఎంతో కష్టపడవలసి ఉంటుంది.

విదేశీ ఆర్థిక సహాయం

మన దేశంలో ప్రణాళిక రూపంలో అభివృద్ధి ప్రారంభమైనప్పటి నుంచీ 1968 మార్చి వరకూ మొత్తం వచ్చిన విదేశీఆర్థిక సహాయం రూ 11525 కోట్లు. ఇందులో రూ 5921 కోట్లు ఆర్థిక సహాయాన్ని ఒక్క అమెరికా దేశం చేసింది. అంటే నూటికి 52 వంతుల సహాయం అమెరికా దేశం చేసింది. నూటికి 9 వంతుల సహాయాన్ని సోవియట్ రష్యా చేసింది. రష్యా చేసిన సహాయం కొంచెమైనా, కంటికి నదలుగా కనిపిస్తుంది. దానికి కారణం కొన్ని ముఖ్యమైన భారీ పరిశ్రమలను స్థాపించడంలో రష్యా సహాయం చేసింది. భిలాయ్ ఉక్కుకర్మాగారం, భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం, భారీ యంత్ర పరికరాల కర్మాగారం మొదలైన పరిశ్రమలు మన దేశపు పారిశ్రామిక జీవనాన్ని పరివర్తనచేశాయి. అమెరికావారు చేసే సహాయం ఎక్కువైనా పైకి కనబడక పోవడానికి కారణం ఎక్కువ భాగం ఆహారధాన్యాల సహాయమై ఉండటమే.

మొత్తం1968 మార్చి నాటికి రూ 3098 కోట్ల విలువచేసే ఆహారధాన్యాలను అమెరికా మనకు అప్పుగా యిచ్చింది. మనం వీటికి రూపాయలు చెల్లిస్తాము. ఆ రూపాయి అనే తిరిగి వారు మన ప్రభుత్వానికి పారిశ్రామిక వేత్తలకు, అభివృద్ధి పథకాలకి అప్పుగా యిస్తారు. ఇదికాక, పారిశ్రామిక అభివృద్ధికి కావలసిన వివిధ యంత్ర పరికరాలను, సామగ్రిని దిగుమతి చేసుకోడానికి వీలుగా మొత్తం విలువ 1968 మార్చి నాటికి రూ 2498 కోట్లదాకా అయింది. అమెరికాలోని బ్యాంకులు కొన్ని సమయాలలో ఏర్పడి కొన్ని విమానాలను కొనడానికి అప్పు లిచ్చాయి. అమెరికా ఎగుమతి—దిగుమతి వ్యాపార బ్యాంకు సంస్థవారు మరికొన్ని అప్పు లిచ్చారు.

గాంధులు

పైన యిచ్చిన వస్తువుల అప్పులు రూపంలో చేసిన సహాయం. అదికాక, (గ్రాంటుల రూపంలో 1968 మార్చినాటికి అమెరికా మనకు రూ 269 కోట్ల సహాయం చేసింది. అనేక విధాల సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించే పథకాలు అమలుకు యివి చాలా ఉపయోగపడ్డాయి.

ఇప్పటివరకూ అమెరికా చేసిన ఆర్థిక సహాయం వల్ల, మనదేశం మున్ముందు బాగా అభివృద్ధికి దోహదం చేసే "పారిశ్రామిక పునాదులు" నిర్మించుకున్నాము. అమెరికా సహాయంతో నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యుత్ రంగం, రోడ్డురవాణా, తంతి తపాలా సౌకర్యాలు, మొదలైన ప్రాథమికరంగాల్లో ఎంతో అభివృద్ధి సాగింది. వీటివల్ల దేశానికి లాభం చాలాకాలంవరకూ కలుగుతూనే ఉంటుంది.

ఇక్కడ గుర్తించవలసిన విషయమేమిటంటే, యింత పెద్ద మొత్తం ఆర్థిక సహాయాన్ని భారతదేశానికి చేయడానికి అమెరికాలో పునాదులు 1952—59 వరకూ అధ్యక్షులుగా నున్న రిపబ్లికను పార్టీ ప్రతినిధి ప్రెసిడెంటు ఐసెన్‌హోవరు హయాములోనే పడ్డాయి. ఆతరువాత స్వర్గీయ కెన్నెడీ, ప్రెసిడెంటు జాన్సన్ డెమొక్రటిక్ పార్టీ వారి పాలనాకాలంలో, యీ విధానాలు బాగా బలపడి, మనకు అత్యధిక ఆర్థికసహాయం అభ్యసనవడం జరిగింది. యిప్పుడు రిపబ్లికన్ పార్టీ ప్రతినిధిగా ఎన్నికైన శ్రీ రిచర్డ్ నిక్సన్ హయాములో కూడ భారత-అమెరికాల మైత్రి వర్ధిల్లి, మమ్మాధ్యాసం పెరిగి, యింకా యింతకంటే ఆర్థిక సహాయాన్ని అమెరికా చేస్తుందనే ఆశించవచ్చు.

పారిశ్రామిక పెట్టుబడులు

విదేశీ సహాయరూపంలో అమెరికా చేసిన సహాయంతో పాటు, అనేకమంది అమెరికా పారిశ్రామిక వేత్తలు, మనదేశంలో వివిధ రంగాల్లో పరిశ్రమలు స్థాపించారు. అటు పంటి అమెరికను పారిశ్రామిక పెట్టుబడుల మొత్తం విలువ 1965 నాటికి రూ.193 కోట్లుంది. శాంతమైన మొత్తం అన్ని దేశాల పారిశ్రామిక పెట్టుబడుల విలువ 1965 లో రూ 936 కోట్లదాకా ఉంది. ఈ రంగంలో అగ్రస్థానం ఇంగ్లండుదే. వారి పెట్టుబడుల నూటికి 56 దాకా ఉన్నాయి. అమెరికాది నూటికి 21 వంతులతో ద్వితీయ స్థానంగా ఉంది. ఈ పెట్టుబడులలో నెలకొల్పబడ్డ పరిశ్రమలు మందులు, రసాయనములు, లోహములు, లోహపు వస్తువులు, ఎరువులు, సిమెంటు మొదలైన అనేక రంగాల్లో ఉన్నాయి. విశాఖపట్టణంలో నెలకొల్పబడ్డ కోరమాండల్ ఎరువుల కర్మాగారం యిటువంటి పరిశ్రమలో ఒక ఉదాహరణ.

ప్రపంచంలోని వివిధదేశాల్లో నెలకొల్పబడేయీ విధమైన పరిశ్రమలకి పెట్టుబడులను సమకూర్చే రంగంలో కూడా అమెరికాదే అగ్రస్థానంగా ఉంది. అయితే, అనేక కారణాల వల్ల, వీటిలో తక్కువ భాగమే మన దేశానికి ఆకర్షింపబడు తున్నాయి. విదేశీ పారిశ్రామిక పెట్టుబడులను మున్ముందు ఎక్కువగా రాబట్టడానికి భారతదేశ ప్రభుత్వం యీ మధ్యనే ఒక సమగ్ర విధానాన్ని ప్రకటించి, వ్యవస్థీకరూపమైన కొన్ని హక్కులు ప్రకటించింది. మున్ముందు, లోగడ వలె, పెద్ద మొత్తాలలో విదేశీ ఆర్థిక సహాయం దొరకడం కష్టం కాబోతుంది. కనుక, యీ విదేశీ పారిశ్రామిక పెట్టుబడులను ఎక్కువగా ఆకర్షించవలసిన అవసరం భారతదేశానికి ఎంతయినా ఉంది. రాజకీయ సుస్థిరత, పాలన నిలకడ, కార్మికశాంతి, ఆర్థిక ప్రగతి— యివి ముఖ్యంగా వీటిని ఆకర్షించడానికి ఉండవలసిన పరిస్థితులు.

శ్రీ నిక్సన్ హయాములో భారత— అమెరికా దేశాల మధ్య స్నేహ సంబంధాలు [illegible] బ్రదరిలా అభివర్ణించబడు. రాజకీయమైన అభిప్రాయ భేదాలు అప్పుడప్పుడు కలిగినా, ఆర్థిక సహాయం విషయంలో ఎటువంటి లోటూ ఉండదని అనుకోడానికి గత రెండు దశాబ్దాల అమెరికా—భారత ఆర్థిక సంబంధాలే ప్రబల సాక్ష్యం.

"కుచేల"

అభివృద్ధికి కావలసిన వివిధ యంత్ర పరికరాలను, సామగ్రిని దిగుమతి చేసుకోడానికి వీలుగా మొత్తం విలువ 1968 మార్చి నాటికి రూ 2498 కోట్లదాకా అయింది. అమెరికాలోని బ్యాంకులు కొన్ని సమయాలలో ఏర్పడి కొన్ని విమానాలను కొనడానికి అప్పు లిచ్చాయి. అమెరికా ఎగుమతి—దిగుమతి వ్యాపార బ్యాంకు సంస్థవారు మరికొ

సుందర నగరంగా విశాఖపట్నం

కార్యక్రమంకోసం కృషి చేయడానికి పెద్దలతో సన్నాహక సంఘం ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జనవరి 21 : అదుకో కుండాదిసిన ప్రవర్ధమాన మవుతూ విస్తృత మవుతూన్న విశాఖపట్టణం అడ్డంకులు లేకుండా పెరిగిపోతూన్న జన బాహుళ్యం పట్టణ ప్రజకు ఆరోగ్య భంగము లేకుండానూ, పెరుగుతూన్న పట్టణం సుందర నగరంగా రూపొందే మార్గాలను అన్వేషించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం. పి. అన్నారు. దానిని సాధించుటకు కొన్ని మార్గములను ఒరవడిలో పెట్టాలని పుర ప్రముఖులూ, పార్లమెంటు సభ్యులూ, పురపాలక సంఘ సభ్యులూ, అధికారుల సమావేశములో పేర్కొన్నారు.

ఈ సమావేశాన్ని శ్రీ విశ్వనాథం ఏర్పాటు చేశారు.

పెరిగిపోతూన్న పట్టణాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అనే అంశమును చర్చించేందుకు ఈ సభను విశ్వనాథం ఏర్పాటు చేశారు. మార్గమును రూపొందించేందుకు తమ తొలి పలుకులలో విశ్వనాథం ఈలా అన్నారు:

టవును ప్లానింగ్ ట్రస్టు రైనందిన పురపాలక సంఘ వ్యవహారాలలోజోక్యం కల్పించుకోకూడదన్నారు. విశాఖపట్టణము సహజ భవుగోళిక స్థానము వల్ల పెరిగి పోతోంది—ఎక్కడ ఆగుతుందో ఎవరూ చెప్పలేరు. ఈ పట్టణ ప్రజా సౌకర్యము కొరకు ప్రస్తుత అవసరములూ స్వల్పకాలిక దీర్ఘకాలిక అభివృద్ధికి సక్రమమైన ప్రణాళికలు అవసరము. ఇప్పుడు పురపాలక సంఘమునకు వస్తూన్న ఆదాయము అయ్యే ఖర్చులో 72 శాతమునకే సరిపోతుంది. రాబడిని పెంపొందించి. కొత్తమార్కెట్‌లు ఏర్పాటువల్ల ప్రభుత్వము మంజూరు చేసే మొత్తాల వల్ల, పన్నులు ఎక్కువ చేయుటం వల్లా, అభివృద్ధి కార్యక్రమములకు ధనము సేకరించాలి. అయితే ఈలా చేస్తే పురపాలక సంఘము అప్రతిష్ట పాలవుతుంది. ప్రత్యేకముగా పట్టణ ఆరోగ్య స్థితిని మెరుగు పరచాలి.

ఇప్పటి జనాభాలో 62 శాతంకు మురుగు దొడ్లు లేవు. మురికి వాడలు అభివృద్ధి అవుతూన్నాయి. ఇవి దినదినమూ పెరిగి పోతూన్నాయి. ఇవిఇంకా పెరగకుండానూ, వున్నవాటిని నిర్మూలించి కేంద్ర ప్రభుత్వం కావలసినంత ధనమును మంజూరు చెయ్యాలి. భూగర్భ మురికి కాలువలు కావాలి.

ఇప్పటి డాల్‌ఫిన్సు నోసుకొండ పెరిగి పోయే పట్టణమునకు మధ్య కేంద్రముగా ఏర్పడుతుంది. ఉన్న సముద్ర తీరం విస్తృతమవుతుంది. ఇటు భీమునిపట్నం, అటు గాజువాకకు కూడా బీచ్ రోడ్డు వస్తుంది. మెట్రొప్రాంతాల లాగ ఉన్న కొండ లన్నిటి మీదనూ భవనాల మయమూ, ఇళ్ల మయమూ అయిపోతాం.

హోమూల యుద్ధానికార్యక్రమము పెరిగి పోతూంది. భారీ పరిశ్రమలు పెరిగి పోతూన్నాయి. పురపాలక సంఘమునకు పున్న యిళ్ల స్థలములు పురపాలక సంఘమునకు ఒదిలి వెయ్యాలి. టవును ప్లానింగ్ ట్రస్టు పట్టణము చుట్టూ వున్న స్థలములను బాగు చేసి ప్రజ పడుపాయమునకు ఏర్పాటు చేయ్యాలి.

పట్టణము పెద్ద రవాణా కేంద్రముగానూ, ఎగుమతులు,దిగుమతుల కేంద్రముగానూ వృద్ధి అవుతుంది. కొద్ది రోజులలో సేవర్ ఎయిర్ జేను ఏర్పడుతుంది.

పెరిగిపోతూన్న అధిక జనాభాను పట్టణము చుట్టూ అయిదు, ఆరుమైళ్ళ ఎక్కువ అయిపోతూన్న జనాభాకు వాస యోగ్యత ఏర్పాటు చెయ్యాలి.

రోడ్లు వెడల్పు చెయ్యాలి. వెడల్పు రోడ్లులు—ప్రజ ఆరోగ్యమును కాపాడతాయి.

రాష్ట్ర ప్రభుత్వము విశాఖపట్టణము అభివృద్ధిలో శ్రద్ధ తీసుకుంటూంది. గోదావరి జలాలు తెచ్చి పరిశ్రమలకూ, ప్రజలకూ కావలసిన నీటి సదుపాయము ఏర్పాటు చేస్తూంది. కావలసినంత విద్యుచ్ఛక్తిని ఈ పట్టణమునకు ఇయ్యడానికి ప్రభుత్వము పాటుపడుతుంది.

ఈ విషయములు దృష్టిలో పెట్టుకుని అధికారులూ, అనధికారులూ సూచనలు చేస్తే ఆ సూచనలలో ఇటు రాష్ట్రప్రభుత్వము సహాయములోనూ, అటు కేంద్ర ప్రభుత్వ సహాయములోనూ లభింప చేసుకునే ప్రయత్నములూ కార్యములూ కొనసాగింపవచ్చునని శ్రీ విశ్వనాథం అన్నారు.

శ్రీ జి. రంగారెడ్డి టవును ప్లానింగ్ ట్రస్టు అధ్యక్షులుఉపన్యసిస్తూ కాలిఫోర్నియా యూనివర్సిటీరిపెర్సిచేస్తూ ఆసియాలో రెండుపట్టణములు—విశాఖపట్టణము, హాంకాంగ్— ఎన్నుకున్నారు. విశాఖపట్టణం కొలది కాలంలో (మేగా పోలిస్) పుత్రరమైన పట్టణముగా తయారవుతుందని తమ రిపెర్సిలవల్ల తెలిసిన అంశములను చెప్పి జోస్యము చెప్పారు.

తాము 1969—1986 సంవత్సరములలో మాస్టర్ ప్లానులో 70.66 చదరపు మైళ్ళ విస్తీర్ణమును తీసుకొని—వసతులు ఏర్పాటు చేసేందుకు అవకాశము కల్పించామన్నారు.

ఇప్పుడు ఉన్న సెంట్రల్ జైలును—భీమునిపట్నంపార్కువేసి—సెంట్రల్ జెయిలూ, దాని ప్రక్కన వున్న ఏడు ఎకరముల ఖాళీ స్థలములో 'సెంట్రల్ కాంప్లెక్సు' ఏర్పాటు చేసేందుకు ప్లాను రూపొందించామన్నారు. పట్టణము నలువైపు— నాలుగు జిల్లాలుగా ఏర్పరచామన్నారు. (1) మెయిన్‌రోడ్డు, (2) గాజువాక, మిడనర్‌రోడ్, సెంట్రల్ జెయిలు. తుటాలు రాకపోకలకు రోడ్లు విస్తృతపరచాలన్నారు.

రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను అప్పు కొరకు ప్రయత్నిస్తే— కావలసిన భవసాయాన్ [illegible]

జనవరి 24 న
ఆంధ్ర హక్కుల
రక్షణ దినం
శ్రీ ఎమ్. రాఘవరావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21 : తెలంగాణా విద్యార్థుల లగ్యాలున్నైనకోర్కెలను నమ్మతం చిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఆంధ్ర ప్రాంత విద్యార్థుల లక్షణమే సమ్మె జరపాలని ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల సంయుక్త కార్యవరణ సమితి ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు పిలుపునిచ్చింది.

ఆంధ్ర ప్రాంత హక్కుల రక్షణకు ఈ సమితి ఇటీవల ఏర్పాటయింది.

జనవరి 24 వ తేదీ "ఆంధ్ర హక్కుల రక్షణదినం" గా పరిగణించాలని సమితి అధ్యక్షులు శ్రీ ఎమ్. రాఘవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమన్వయ క్షేమం చేసినందువలన, ఆంధ్ర ప్రాంత హక్కులను కాపాడలేకపోయినందువలన, ముఖ్యమంత్రి తమ పదవినుంచి వైదొలగాలని ఆ ప్రకటన పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన పిదప వాస్తవాలను పరిశీలించిచూస్తే, అత్యధిక ప్రయోజనాలు తెలంగాణాకే చేకూరినట్లు స్పష్టం అవుతుంది. సచివాలయ ఉద్యోగాలలోనే కాక తెలంగాణాకు మంత్రి పదవులలో కూడా హెచ్చు ప్రాధాన్యం అభిస్తున్నది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులలో 50 శాతం మంది, తెలంగాణాకు చెందిన వారు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రాంతంవారి ప్రయోజనాల రక్షణ కొరకు, రాజధానిని, హైదరాబాద్‌నుంచి విజయవాడకుగానీ గుంటూరుకుగానీ మార్చాలనికూడా ప్రకటనలో కోరడం జరిగింది.

—:o:—

ఒంగోలులో శ్రీ మోచర్ల రామకృష్ణయ్యకు సన్మానం

ఒంగోలు, జనవరి 21 : విజ్ఞాన సమితి యూజమాన్యమున సరసకవి, సాహిత్యరత్న శ్రీ మోచర్ల రామకృష్ణ కవికి, సి. వి. ఆర్. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిననన్మాన సభకు శ్రీ శివశంకరస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ధారా రామనాథశాస్త్రి కవిని పరిచయం చేస్తూవారి కవితా శైలిని, వివరించారు.

శ్రీ రామకృష్ణయ్య "రామాయణములో రాముని మానవత్వం పై" ప్రసంగించారు.

తర్వాత కవి సన్మానం జరిగింది. నూతన వస్త్రములు రు 1116 — సమర్పించారు. ఒంగోలు పర్వత సంఘము వారు కూడా సన్మానంలో పాల్గొన్నారు.

శ్రీ శివశంకరస్వామి ప్రసంగిస్తూ కవివర్యుల ఆంధ్రదేశమున చిర పరివితులనియూ. వారు సంస్కృతంధనులు ప్రజల ప్రశంసలను పొందినవారనియు, లూనాన్మానము ఒంగోలులో జరగడం ఎంతయు ముదావహమన్నారు.

శ్రీ భీమరాజు నరసింహారావు (విజ్ఞాననమితి కార్యదర్శి) సన్మానంలో సహకరించిన యావ స్మరించికి, సమితి తరపున వందన సమర్పణ చేశారు.

కృష్ణాజిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి పద్మజా [illegible] ఈ నెల 13 న ఎచిలిపట్టణం లో జమ్ము—కాశ్మీర్ సాంస్కృతికబృందం నాయకునికి బహుమతిని అందజేసినప్పుడు తీసినఫోటో

బియ్యం అమ్మకు పర్మిట్లు నిలుపుదల

కృష్ణా జిల్లాలో పరిస్థితి

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 21 : ప్రభుత్వం 1969 జనవరి ప్రారంభం నుండి చిల్లర అమ్మకాలకు బియ్యం పర్మిట్లు యివ్వడం నిలిపి వేశారు. రాష్ట్రంలో ఎగుమతులు నిమిత్తం స్వేచ్ఛా వ్యాపారంకు 1968లో యిచ్చిన పర్మిట్లు తప్పితే,ఈ కొత్త సంవత్సరం కొత్త పంటకు కూడా పర్మిట్లు యివ్వనందున రోగులు యిచ్చిన పర్మిట్లు అయిపోతున్నందున ఎక్కడైనా కొద్ది నిల్వలు ఉన్నవారు హెచ్చు ధరలకు అమ్ముకుంటున్నారు.

ఈ పర్మిట్లు తాలూకు బియ్యం కొత్తగా వచ్చిన ప్రారంభంలో రు 90లుగా ఉండి పుడు రు 110 లకు పెరిగింది.

విజయవాడలో 85 రూ. నుండి రు 92 లకు కొంటున్నారు. రవాణా, తదితర ఖర్చులు చేర్చినప్పుడు చిల్లరగా కిలో రూ 1 అమ్మవలసి ఉంటుందన్నమాట. (68 డిసెంబరులో కొక డిపోల్లో అమ్మిన ధర రు 0—89 పై)

కృష్ణా జిల్లాలో ప్రభుత్వం ధర స్థిరంటాలు రు 72—69 లుండగా, నాడకంద్రాలు కిలో రూ 1 పంటున కొనవలసిన దుస్థితి ఏర్పడ లోంది.

రాష్ట్ర మొత్తంలో ఏలాంటి నిర్బంధాలు లేకుండా రవాణాకు అనుమతి యిస్తే కంట్రోలు ధరకంటే బియ్యం ధర తగ్గి సరసమైన రేట్లకు ప్రజలకు అందుబాటులో వుండే అవకాశాలు వున్నాయని పౌర సరఫరాల వర్గాలు చెపుతున్నారు.

80 శాతం ప్రభుత్వమునకు, 20 శాతం స్వేచ్ఛా వాణిజ్యం అంటూ ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనది కాదని, దీనివల్ల ధరలు పెరిగి పేద ప్రజలకు భారం పెరుగుతుందని కూడా కొందరు వర్తకులంటున్నారు.

—:o:—

పౌరశాఖమిక సదస్సు: ప్రముఖుల చర్చలు

24న విజయవాడలో ముఖ్యమంత్రిచే ప్రారంభం

విజయవాడ, జనవరి 21: విజయవాడలో 24 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేసే 2 రోజుల పౌరశ్రమిక సదస్సు కార్యక్రమ రూపం నిర్ణయించేందుకు మొన్న యిక్కడ అధికార అనధికార ప్రముఖుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి ప్రసంగిస్తూ యీ సమావేశంలో చర్చించేవిషయాలను జిల్లాలోని పరిశ్రమలకు సంబంధించిన వారంతా సమావేశాలను చేసి నిర్ణయించాలని యీ సదస్సు ప్రారంభోత్సవం తరువాత, గ్రూపు చర్చలు,పౌరశ్రమిక ప్రదర్శనం, ఫిలిం ప్రదర్శనం జరుగుతాయి.ప్రస్తుతమున్నపరిశ్రమలను పటిష్టం చేసి వాటిని విస్తరించటానికి ఆలోచనలు జరుగుతాయి.

వివాహ సంబంధ సమాచార శాఖ

విజయవాడ, జనవరి 21 : విజయవాడలో వివాహసంబంధ సమాచారశాఖ నెలకొల్పటానికి యిక్కడ కమ్మహాస్టల్‌లో శ్రీ వడ్డె శోభనాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ పనకు నిర్ణయించి, సంఘ అధ్యక్షులుగా శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యను ఎన్నుకొని కార్యనిర్వాహకవర్గాన్ని నియమించే అధికారం ఆయనకిస్తూ తీర్మానించారు. శ్రీయుతులు అరిశెపూడి రామనాథం, వడ్డె శోభనాద్రి (ఉపాధ్యక్షులు),నెన్నుపాటి శేషగిరిరావు(కార్యదర్శి)గా శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య నియమించారు. వీరితో 7 గురిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

శ్రీయుతులు పోడవరపు రాధాచారి, నెన్నుపాటి శేషగిరిరావు, శ్రీమతివిద్య, యల్ల సుందరి కూర్మారావు, రాధాకృష్ణ, కొడాలి సీతారామయ్య, శిష్టా జూర్యనారాయణ మూర్తి, రేతినేని సుబ్బారావు, అక్కినేని భాస్కరరావు (ఎం. ఎల్. ఏ), కనకమేడల వెంకటరామయ్య, కె. వెంకట్రామయ్య (పభృతులు సంఘ ఆవశ్యకరమైనవారిని ప్రసంగించారు.

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

సభలు—సమావేశాలు

ఏలూరు, జనవరి 21 : పశ్చిమ గోదావరి జిల్లా. సి. పి. విద్యుత్ సిబ్బంది సంఘం వారి కార్యాలయభవనం నిర్యుత్ నివాస్‌కు ఇక్కడి ఆర్టీసీ ఆవరణలోవిద్యుత్‌సంస్థ అధ్యక్షులు సిద్ధి శ్రీ సి. నరసింహం 24వ తేదీ ఉదయం 9—40 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

* * *

నెల్లూరు, జనవరి 21 : అయ్యా దేవర కాళేశ్వరరావు సంఘాల నారి 88వ జయంతి మహాసభ 22వ తేది సాయంత్రం యిక్కడి రామమాహాన గ్రంథాలయం హాలులో జరుగుతుంది. తాసు సభ్యులు డాక్టర్ టి. వి. యస్ చలపతిరావు అధ్యక్షత వహిస్తారు.

* * *

మాడిపేడు, జనవరి 21 : కృష్ణా జిల్లా మచిలీపట్నం తాలూకా మాడిపేడులో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణోత్సవాలు 21వ తేదీ నుండి 25వ తేది వరకు జరుగుతాయి.

* * *

శ్రీకాకుళం, జనవరి 21:శ్రీకాకుళం జిల్లా గత కార్మిక మహాసభలు ఫిబ్రవరి ఆరవతేదీన జరుగుతాయి. శ్రీ గొరు అప్పన్న అధ్యక్షతన సహకార సంచార కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.

నూనె గింజలతో స్వయంపోషకత్వం

వచ్చే 5 ఏళ్లలో సాధనకు పథకాలు

హైదరాబాద్, జనవరి 21: దేశంలో నూనె విత్తుల ఉత్పత్తిని వచ్చే ఐదేళ్లలోను 33 శాతం అధికం చేయడానికి కేంద్ర నూనె విత్తుల సంఘం కార్యక్రమాలను రూపొందించినట్లు ప్రాంతీయ నూనె విత్తుల అభివృద్ధి కార్యాలయం డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. మైనీ నేడు యు. ఎస్. ఐ. విలేఖరితో చెప్పారు.

ప్రస్తుతం దేశంలో 98 లక్షల టన్నుల నూనె విత్తులు పండుతున్నాయి. వచ్చే ఐదేళ్లలోను వీటి ఉత్పత్తిని120 లక్షలటన్నులకు పెంచి వీటిని దిగుమతి చేసికొనే అవసరం లేకుండానే చేయాలని తలపెట్టారు.

ఏదో ఒకరకం విత్తులను గాక అన్ని రకాల విత్తులఉత్పత్తిని అధికం చేయడం ద్వారా పై లక్ష్యాన్నిసాధించదలిచారు. ప్రస్తుతఆముదం, ఆవాలు, వేరుశనగ రకాల స్థానే అధిక రాబడి రకాలను వినియోగిస్తారు. ప్రాబెకు ప్రాంతాలలో బహుపంటల విధానాన్ని అమలుచేయడం వర్షాభావ ప్రాంతాలలో పడును ఆరకుండా చేయడం, ఇతర మెట్ట సాగు విధానాలను అమలుచేయడం జరుపుతారు. అయితే యీ పంటలకు లభ్యమయ్యే నీటిపై యీ కార్యక్రమం ఆధారపడి ఉంటుంది.

ఉద్దేశించిన 120 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధిస్తే,దేశ అవసరాలుతీరడమేకాక, ప్రతిరకం విత్తులను లక్ష టన్నుల వంతున ఎగుమతి చేయడానికి కూడా అవకాశం ఉంటుంది.

దేశంలో 38.86 లక్షల టన్నుల నూనెలు కావలసివుంటుందని అంచనా. ప్రత్తివిత్తులు, తవుడు, తెలకపిండి మున్నగు వాటిద్వారా 89 వేల టన్నుల నూనెలను మిగిలిన నూనెను సాగుద్వారాను సాధింపవచ్చునని బాసిస్తున్నారు.

నూనె విత్తులు,వాటి అనుబంధ ఉత్పత్తులు విదేశమారక ద్రవ్య ఆర్జనకు మంచి సాధనాలు. 1963—64 లో వీటి ఎగుమతులు రు.57.1కోట్లుకు పెరిగింది కాని తర్వాత దేశంలో వాడకం హెచ్చడంవల్ల వంటనూనెల ఎగుమతులను నిషేధించడంవల్ల యీ ఆర్జన తగ్గి పోయింది.

ఎగుమతి పథకం క్రింద వేరుశనగ ఉత్పత్తిని అధికం చేసే కేంద్ర ఒక్క పథకం రెండేళ్లుగా దేశంలో అమలులో ఉంది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు జిల్లాలలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద రాబీ, వేసవి కాలపుపంటలలో వేరు శనగను రెండవ పంటగా వేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ రాజస్థాన్, పంజాబ్, హర్యానాలలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద గోధుమ సాగు ప్రాంతాలలో ఇతర పంటగా వేరుశనగను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తారు.

ఆముదాలు దేశంలో ఇప్పుడు 1.5 లక్షల టన్నులుఉత్పత్తి అవుతున్నాయి.ఈ ఉత్పత్తిని రాబోయే 5 సంవత్సరాలలోను3.6లక్షల టన్నులకుపెంచుతారు. కొత్తగా ఎస్. పి. సి. —1 అనే రకంగింజలనుపండించేయడంద్వారాఉత్పత్తిని బాగాపెంచవచ్చు. పైగా యిది వాలుగున్నర నెలల పంట. ఇంతవరకు ఎకరానికి రు. 200 వచ్చే లాభం, యీ కొత్తరకం వల్ల వేయి రూపాయలు అవుతుంది.

ఆవాలును మిశ్రమ పంటగా కాక, ప్రత్యేక పంటగా వేస్తారు. ఇందువల్ల సస్యరక్షణ చర్యలను అమలు చేసే వీలు కలుగుతుంది.

ప్రధానంగా వేరుశనగ ఉత్పత్తిని 25 శాతం ఆముదాల ఉత్పత్తిని సుమారు 50శాతము పెంచడంద్వారా దేశంలో నూనె విత్తుల ఉత్పత్తిని 120 లక్షల టన్నులకు పెంచేలక్ష్యాన్ని సాధిస్తారు. ఒక్క సెంట్రల్ వ్యవసాయపద్ధతుల వల్లనే దసుపు ఉత్పత్తిలో 77 శాతం సాధించవచ్చునని శ్రీ మైనీ తెలిపారు.

బందరు సమితి బడెటు ఆమోదం

బందరు, జనవరి 21 : బందరు పంచాయితీ సమితి 1968—69 సం. సవరింపబడిన బడ్జెటు,69—70బడ్జెటు అంచనాలు 17వతేదీనజరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ బూరగడ్డ వాయునందనరావు అధ్యక్షత వహించారు. బి.డి.వో., శ్రీ కె.పి. గురువాచార్యులు బడ్జెటు ప్రవేశ పెట్టారు— ఏలుపటి సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

1969—70 బడ్జెట్ అంచనాలో ఆదాయం రు 1897500లు, ఖర్చులు రు. 1350600 లుగా చూపారు. యిందులో ప్రధానమైన వేటాయింపులు వ్యవసాయం రు 23900, రహదారులు రు 298600 సమాజారోగ్యం రు42800,విద్య రు771600 ఉన్నాయి. (స్వ. వి)

బందరులో గుర్తుతెలియని శవం

బందరు, జనవరి 21 : నిన్న సాయంత్రం ఇక్కడ కాలేజీ సెంటరు కాలువ సమీపంలో గుర్తు తెలియని 26 ఏళ్ల యువకుని శవం కనిపించగా, దానిని పరీక్షార్థం ఆస్పత్రికి పంపారు.

ఈ యువకుని శరీరంపై కోటు క్యాప్, డ్రాయరు, బెడలో ఎర్రతాడు మాత్రం ఉన్నాయని ఇనుకుదురు పోలీసువారు చెప్పారు. (స్వ. వి.)

—:o:—

తడికెలపూడి గ్రామీణ బ్యాంకు కార్యవర్గం

ఏలూరు,జనవరి21: తడికెల పూడి గ్రామీణ బ్యాంకు పాలకవర్గం సభ్యులుగా ఈ దిగువ వారు ఎన్నికైనారు అధ్యక్షు డు:శ్రీ పనువులేటి సూర్యనారాయణ, ఉపాధ్యక్షు డు:శ్రీవడ్లమూడి రామారావు, డైరెక్టర్లు: శ్రీ బొప్పన సత్యనారాయణ, శ్రీబొప్పన చినలక్ష్మయ్య, శ్రీ కోటగిరి కృష్ణయ్య, శ్రీ పెరవలి శ్రీరాములు, శ్రీకిరుగుబల్లుల పోతురాజు, శ్రీ కానర్లపాటి సత్యనారాయణ. (స్వ. వి.)

—:o:—

గురజాలలో ఆస్తిక మహాసభలు

గురజాల, జనవరి 21 : ఆంధ్రప్రదేశ్ ఆస్తిక మహాసభలు ఈ నెల 25, 26 తేదీలలో గుంటూరు జిల్లా, గురజాలలో జరుపుటకు తగు ఏర్పాట్లు పూర్తి అయినాయి.

మహాసభలు జరిపించుటకు కావూరి వెంకయ్య ఆస్తిక సంఘ అధ్యక్షులుగానూ శ్రీ యస్. పి. గురువులు శ్రీ బి. రాధాకృష్ణమూర్తి సంయుక్త కార్యదర్శులుగాను, శ్రీ పి. బాలకృష్ణ కార్యదర్శిగా ఏర్పాటయినారు.రాష్ట్ర మండలి ప్రజా సమాజమందరూ ఆ సమావేశములో పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్లు

రు. 320 ఖరీదు గల ప్రపంచ ప్రఖ్యాత3బ్యాండ్ ఆల్ వర్ల్డ్ పోర్టబుల్ 'Windsor-Hitachi' [illegible] 10/— వంతున వెంపరి వాయిదాలపై చెల్లించి పొందండి. ప్రతిగ్రామమునకు,నగరమునకు పంపగలము. వ్రాయండి.

ATLASCO. (E-10)
P. O. Box 1329, Delhi-9.

రు. 10/—లకు ట్రాన్సిస్టర్



వెంకు రు. 10 వంతున వాయిదాలపై చెల్లించి రు. 325/— విలువగల ప్రపంచ ప్రఖ్యాత నేషనల్ 5 బ్యాండ్ ఆల్ వర్ల్డ్ (న్యూమాడల్) పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. వేడే ఆర్డరు వ్రాయండి.

UNITED INDIA CORPORATION
Halka 52 (T-19) AMRITSAR

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. వైద్యంచేయుటకు మరియు ప్రభుత్వముచే B రిజిస్ట్రేషన్‌ను సంపాదించునందిదు లగుటకు యిది మిక్కిలి ఉపయోగమైనది. విద్యార్థులగల తెలుగు ప్రాస్పెక్టస్ కొఱకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్,
6, స్ట్రింగర్స్‌పేట్, మద్రాసు-1.

ప్రకటన

19—1—69 తేదీ గుంటూరు తాలూకా వెనిగండ్ల, కొండాశేషిరెడ్డిగారి ఎద్దులు రెండు, బండిని జేతగాడు తెల్లవారుజామున తోలుకొని పోయినాడు. నిలువుతల పుల్లఎద్దులు, ఒకటి మొఖాన తెల్ల మచ్చ వున్నది. జీతగాడికి 25 సంవత్సరముల వయసు, నల్లనివాడు. సుమారు 4½ అడుగులు వుంటాడు. ఈతనిని ఎద్దులను, బండిని పట్టించిన వారికి రు. 116—00 లు యివ్వబడును.

ఇట్లు, కొండా శేషిరెడ్డి.

చేతి గడియారం
రు 6/—లకు మాత్రమే

5 జాయింట్స్‌గల [illegible] గడియారం, 5 [illegible] గ్యారంటీతోను.6/- [illegible] వెలు [illegible] పోస్టేజీతో రు.1.15 [illegible]

ఇది మా హనీమూన్ పెంట్ కార్పొరేషన్ వారి [illegible] ఇన్‌స్టిట్యూట్ వారికి [illegible] పంపబడినది.

Swiss Watch Trading Co.
P.B. 87 (APR) Jullundur City

పెదపాడు పంచాయితి సమితి

వేలం ప్రకటన

ఈ క్రింద తెలియవరచిన వర్క్‌షాపు మరియు యితర పరిశ్రమ కేంద్రములయొక్క మెషినరీ పనిముట్లు తయారీ వస్తువులు పెదపాడు పంచాయితీ సమితి వారిచే సమితిప్రాథమిక పాఠశాల భవన ఆవరణము (పెదపాడు) నందు ది. 17-2-1969 తేదీన ఉ. 9 గంటలకుఈ క్రింద పంతకముచేసినవారి సమక్షమున బహిరంగ వేలములో అమ్మబడును. వేలములో పాల్గొనదలచినవారు రు. 250 లు డిపాజిటు కట్టి పాల్గొనవలెను. పాట ఖరారు చేసినవెంటనే పాటదారుడు సొమ్ము వెంటనే కట్టవలయును. వేలము షరతులనకు వస్తు వివరములకు క్రింది వారితో ఆఫీసు పని చేయు వేళలందు సంప్రతించవలెను.

1. 36" బాండ్‌సా (మోటారు లేకుండా)	1
2. పోర్టబుల్ కైన్‌హెడ్ జర్	1
3. 6" బెంచి గ్రైండర్లు	2
4. 4½" వుడ్‌వర్కింగు లేత్సు	2
5. విల్గార్ డ్రిల్లింగుమెషిను (మోటారు లేకుండా)	1
6. కరంటు బ్లోయర్	1
7. టిక్‌నెస్‌కంప్రెస్డ్ ప్లానర్	1
8. గాస్ వెల్డింగ్ సెట్, బ్లాప్ మరియు డై సెట్, స్ప్రేజింగు క్లోజింగు మెషిను, కంబళి నేత మగ్గములు వర్క్‌షాపు పరికరములు నవ్వారు నేత పరికరములు కంబళి నేత పరికరములు	1

బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్.

HEXAMAR హెక్సామ్రిన్-20 E.C

దీర్ఘంగరునుంచి, మార్చి నెలవరకు రెండవ పంటకాలములో వరి, చెఱకు, ప్రత్తి, మిరప, మొదలగు పంటలపై పప్పుకాయ తొలుచు పురుగు, అశుముడుత వరినల్లులు, వగైరా పలురకములైన పీడలను నిర్మూలించు శక్తివంతమైన క్రిమిసంహారిణి.

మితమైన ధరకు అపరిమిత శక్తిగల క్రిమిసంహారి.

మా ఇతర క్రిమిసంహారక మందులు:-
హెలాథార్ 50 E.C — హెప్టాక్లోర్ 65% W.P
హెలాథార్ 2% పౌడర్ — హెప్టాక్లోర్ 80% W.P
హలాథార్ 50% E.C — హెప్టాక్లోర్ 75% W.P
D.హెచ్.పి 50% W.P — హెప్టాక్లోర్ 75% W.P
B.H.C. 50% W.P — కాప్రమార్ 50% W.P
మరియు అన్ని క్రిమిసంహారక మందులు.

అధిక వ్యవసాయముకొరకు మరియు సంపద పెంపుదలకు ఎల్లప్పుడు హెక్సామార్ మందులనే వాడండి.

భారత్ పల్వరైజింగ్ మిల్సు (ప్రైవేట్) లిమిటెడ్.,
బొంబాయి—25. మద్రాసు—19
డిపో: నేమేలల్ టుబాకో కంపెనీవద్ద, గుంటూరు—4

తుని తాలూకా గ్రామోద్యోగుల సమావేశం

తుని, జనవరి 21 : తుని తాలూకా గ్రామోద్యోగుల సంఘ మహా జనసభ వారు స్థానిక శాసన సభ్యులు శ్రీ రాజా బుల్లి బాబు అధ్యక్షతన తుని శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానమునందు సమావేశమైనారు. శ్రీ వి. ఎస్. ఎస్. ప్రకాశరావు ప్రార్థనతో సమావేశం ప్రారంభమైనది. శ్రీ బుల్లిబాబు గ్రామోద్యోగుల వ్యవస్థ గురించి వివరించారు. ప్రభుత్వం గ్రామోద్యోగుల ఎడల సానుభూతి కలిగి ఉన్నదనీ, గ్రామోద్యోగుల న్యాయమైన కోర్కెలను సత్వరమే అనుకూలముగా పరిష్కరించెదరని చెప్పినారు. వారి సహకారములు గ్రామోద్యోగులకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణ మూర్తి సంఘ సమర్పణలో సభ ముగిసింది.

విశాఖ జింక్‌శుద్ధి కర్మాగానికి రాజస్థాన్ అభ్యంతరం

ఉదయపూర్, జనవరి 21 : ఖనిజ తనుమతి [illegible] ప్రతినిధికి విశాఖపట్టణంలో తుత్తునాగంలుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి అత్యవసరమయ్యే సాధనసంపత్తిని, రాజస్థాన్ ఉదయపూర్‌జిల్లాలోని తుత్తునాగం గనులను సురుకుగా అభివృద్ధిపరచేందుకు ఎదురుగాంచదగునని రాజస్థాన్ పరిశ్రమల మంత్రి శ్రీ హరిదేవ్ జోషి, కేంద్ర ప్రభుత్వ గనులు, లోహాలశాఖ సహాయమంత్రి శ్రీ పి. సి. సేతికి చెప్పినట్లు తెలిసింది.

ఉదయపూర్‌జిల్లాలోని గనులను అభివృద్ధి పరచినట్లయితే, విదేశీ

హిందీ భాషాభివృద్ధికి అంతా కృషి చేయాలి

కేంద్రమంత్రిణి సరోజిని మహిషి విజ్ఞప్తి

తెనాలి, జనవరి 21:

హిందీ దేశభాష. ప్రజల భాష. దీనికి బలంచేకూర్చుకోవాలంటే దేశ ప్రజలంతా కలిసిమెలిసి కృషిచేసి యీ భాషను నిర్మించుకోవాలి. అని కేంద్ర ప్రభుత్వ మంత్రిణి డాక్టర్ సరోజిని మహిషి హిందీ ప్రచార మహాసభలను ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

24 వ ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారమహాసభలు శ్రీ గంగాశరణసింహా అధ్యక్షతన ఇక్కడ జరిగాయి.

దక్షిణభారత హిందీ ప్రచారసభ ఉపాధ్యక్షులు శ్రీ వి. పి. రాఘవాచారి ఎం. ఎల్. సి. స్వాగతం చెప్పారు.

మహాసభలను ప్రారంభిస్తూ డాక్టర్ సరోజినిమహిషి యిలా అన్నారు:

"హిందీ భారతదేశానికి సామాన్య భాష. హిందీ నేర్చుకొనేవారు వ్యాకరణం విషయమై భయపడుతారు. హిందీలోని లింగబేదాలు వారిని తికమకపెడతాయి. అందువల్ల హిందీయేతర ప్రాంతీయులం మాట్లాడేందుకు తప్పులు వస్తాయేమో అని భయపడవలసిన అవసరం లేదు.

"మన దక్షిణాది భాషలు, సాహిత్యం ఎంతో గొప్పవి. వీటిపై సంస్కృత ప్రభావం బాగా వుంది. ఉత్తరాది భాషల్లోనూ సంస్కృత శబ్దాలుమిక్కుటంగా ఉన్నాయి. అందువల్ల భారతదేశ భాషల్లో సమానత్వం కనిపిస్తుంది. పరస్పరాన్యులందరికీ మాతృభాష, దేశభాషల ద్వారా విద్య నేర్పాలి. అందరూ ఎక్కువ భాషలు నేర్చుకోలేరు. దేశంలోని విభిన్న భాషల సాహిత్యం హిందీలో ప్రతిబింబం కావాలి. తెలుగు, తమిళం మొదలుగా గల భాషల్లో వెలువడే సాహిత్యం హిందీ భాష ద్వారా యావద్భారతానికి అందజేయాలి. అప్పుడే భారత జాతీయ జీవితం పరిపుష్టం అవుతుంది. భారతదేశ సమైక్యతను దృష్టిలో పెట్టుకొని జాతీయ భాషా ప్రచారం చేయడం అవసరం.

దక్షిణాది భాషల ప్రచారం జరుగుతూ ఉన్నది. వీటికి ప్రోత్సాహం అవసరం. దక్షిణ భారతీయులు మూడు భాషలు నేర్చుకొంటున్నట్లు ఉత్తరభారతీయులు కూడా మూడు భాషలు నేర్చుకోవాలి. తద్వారా దేశ సమైక్యత నిలబడుతుంది. దీనితోపాటు భాషా సమైక్యత, సాహిత్య సమైక్యత పరిపుష్టమవుతుంది. ఏ భాషా సాహిత్యాన్నీ అదుపులో పెట్టి మనం అభివృద్ధికి తీసుకొనిరాలేము. వాటంతటవే సృజనాత్మకంగా వికసిస్తాయి. అందుకు దోహదం కాగల ప్రక్రియలు కనుగొనాలి. పారిశ్రామిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్రం మొదలుగా గల విషయాలకు సంబంధించిన పుస్తకాలు హిందీలో రావాలి. మన జాతీయ భాషను ప్రోత్సహించుకోవాలి అని ఆమె అన్నారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ, ఆంధ్ర కార్యదర్శి శ్రీ చంద్రభట్ట అప్పన్నశాస్త్రి పరిచయం సమర్పించారు.

సభాధ్యక్షులు బాబూ గంగాశరణ్ సంహా అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు: హిందీ భాష గొప్పదని, దాన్ని మనం దేశ భాషగా అంగీకరించలేము. ఆ భాషను మాట్లాడేవారి సంఖ్య ఎక్కువ. అందువల్లనే హిందీకి ప్రాముఖ్యం వచ్చింది. భారతీయ భాషల్లోని సాహిత్యం హిందీ ద్వారా యావద్భారతానికి అందాలి. హిందీ ప్రారంభంనుండి సమన్వయ భాషగా ఉపయోగించబడుతూ వుంది. భారతీయ భాషల అత్యంత వన్నెహితత్వంతో హిందీ భాషాభివృద్ధి జరగాలి. వ్యాకరణం భాషలకు బంధనం కాకూడదు. దక్షిణాది ఆచార్యులు ఉత్తరాదికి వెళ్లి భక్తి ప్రచారం కావించారు. అలాగే ఉత్తరాది వారు దక్షిణాదికి వచ్చారు. అందువల్ల ఉత్తర దక్షిణ భేదాలు పెంచడం మంచిది కాదు. దేశ భాషలమీద దేశ పరిస్థితుల ప్రభావం సంస్కృతి ప్రభావం పడుతుంది.

శ్రీ రామధారీసింహ 'దినకర్' ప్రసంగిస్తూ, దేశంలో చిన్న చిన్న విషయాలు విషరూపం ధరించి వికటాట్టహాసం చేస్తున్నాయి. జాతీయ దృక్పథంతో హిందీ భాషను దేశ భాషగా గాంధీజీ అంగీకరించారు. గాంధీజీ ఉత్తరాదిని పర్యటిస్తున్నప్పుడు హిందీ ద్వారా ప్రజలతో సంబంధం పెట్టుకొనేందుకు హిందీని ఎన్నుకున్నారు. హిందూ ముస్లింసమైక్యతకై హిందూస్తానీ ప్రచారం చేయమని చెప్పారు. హిందీలో అన్ని భాషలవారు రచనలు చేశారు. సద్భావకట్టుబడుటంటే తెలుగు కవి హిందీలో వ్రాయగా, తెలుగులోకి వచ్చారు. అవురంగజేబు కుమార్తె జేబున్నీసా హిందీలో కావ్యాలు రచించింది.

ప్రాంతీయ భాషల్లో ప్రభుత్వం సాగించవచ్చును. బీహారులో హిందీలో పని మాసాల పాటు ప్రభుత్వం యంత్రంగా సాగింది. ఇతర దేశాలలో రెండు మూడు భాషల్లో ప్రభుత్వ వ్యవస్థ జరుగుతూంది. మన దేశంలో ఆసియా సహకారిస్తేనేగాని హిందీభాషలోను, ప్రాంతీయ భాషల్లోను పని సక్రమంగా జరుగదు.

విఘంటువులో ఉండే శబ్దాలు అన్ని బోర్డు పనికిరావు. అర్థంలేని శబ్దాలు వాడబడుతున్నాయి. ప్రభుత్వస్థాయిలో శబ్దాలు ఎన్నుకునే విషయంలో చాలా గందరగోళం ఏర్పడింది. భారత ప్రజల అభివృద్ధి ప్రాంతీయ భాషల అభివృద్ధిపైనే ఆధారపడి ఉన్నది" అన్నారు.

అఖిలభారత హిందీ సంస్థలకు కోశాధ్యక్షులు శ్రీ మేహరా ఆనందస్వరూప్ కూడా ప్రసంగించారు. శ్రీ రాధాకృష్ణమూర్తి సందర్భ సమర్పణ చేశారు.

గంగాశరణ్ సింహ అధ్యక్షతన ప్రారంభం

తెనాలి, జనవరి 21: 24వ ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార మహాసభలు సోమవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ఇవి ప్రారంభమయ్యే సమయానికి వర్షం కురిసి పందిరి సంస్థాపన [illegible] ఇబ్బందులు కలుగజేశాయి. నిర్మాణ హేమలతల ప్రార్థనతో సభ ప్రారంభమైంది. శ్రీ మండలి వెంకటేశ్వరరావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ గంగాశరణసింహా అఖిలభారత హిందీ సంస్థాన ప్రధాన మంత్రి ఎం. పి. దక్షిణ భారత హిందీ ప్రచార సభ) అధ్యక్షత వహించారు. ప్రథమంలో శ్రీ రామానందశర్మ సభను ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యదర్శి శ్రీ చవకుల నరసింహమూర్తి తమ కార్యదర్శి నివేదికనమర్పించారు. సభాధ్యక్షులు శ్రీ గంగా శరణ సింహా ఎం.పి. ప్రసంగించారు.

తరువాత శ్రీ సారంగపాణి (దక్షిణ భారత హిందీ ప్రచారక సభా కార్యదర్శి) మాట్లాడారు.

శ్రీ ఆంజనేయశర్మ శ్రీ వి. పి. రాఘవాచార్యులు ఎం.ఎల్.సి. (దక్షిణభారతహిందీప్రచార సభఉపాధ్యక్షులుమాట్లాడుతూ ప్రచారకమండలి, ప్రేమీమండలులు రెండూ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయడంలో రెండూ మూల స్థంభాలు. ప్రచార కాలంలో వుత్సాహం కనుపించడం లేదనడం వుత్సాహం అగ్గిన మాట వాస్తవమే గాని విద్యార్థులసంఖ్య తగ్గడంలేదు సహాయ ప్రచారకులకు తగిన పారితోషికం సహాయం చేయడానికి పోటీ నిస్తున్నాము. ప్రచారకునికి 30 రూపాయలు కేంద్ర ప్రభుత్వం యిస్తుంటే చాందు గాన మీరంతా సహాయపడాలి. 130 మందిని మాత్రమే కేంద్ర ప్రభుత్వం నియమించింది. కానిమామండలిలోవున్నవారిసంఖ్యలేకుండా అవసరమైనంతగా ప్రచారకులనునియమిస్తాం. అంతాసహాయపడాలి, జూనియర్ కాలేజీలో హిందీనిర్బంధంగా పెట్టడంసమంజసంగాదు స్కూలు పైనలు క్లాసు వరకు మాత్రమే నిర్బంధంగా హిందీ నేర్పడం అవసరం. తెలుగును కాదని హిందీని ప్రవేశ పెట్టం క్రమమైన పద్ధతులతో హిందీ భాషను నేర్ప దలచాం. భాషాపరిజ్ఞానం నూతన పద్ధతుల ద్వారా నేర్పదలచామన్నారు. దీక్షతో లక్ష్యశుద్ధితో హిందీ ప్రచారానికి ఆంధ్రప్రదేశంలోని వారందరూ సహాయపడగలరని ఆశిస్తున్నామని ముగించారు. శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

—o:o—

మైసూరు ప్రభుత్వ సిబ్బంది కొత్త వేతనాలు

బెంగుళూరు, జనవరి 21 : మైసూరు ప్రభుత్వ సిబ్బందికి కొత్త వేతనాలు నిర్ణయిస్తూ వేతన సంఘం చేసిన సిఫార్సు లన్నింటినీ అమలు జరపడానికి సుమారు 20 కోట్లు ఖర్చు అవుతుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి రామకృష్ణ హెగ్డె నిన్న శాసన సభలో తెలియచేశారు.

అదనపు ఖర్చు భరించడానికి కేంద్రప్రభుత్వ సహాయాన్ని అడిగామని కూడా ఆయన తెలియచేశారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ సుమారు ప్రభుత్వానికి చెల్లించే మొత్తం ఆదాయంలో 38.8 శాతం ఉద్యోగుల జీతాలకింద ఖర్చు చేస్తున్నామని చెప్పడానికి పరిపాలనా సంస్థ [illegible] ఆర్థిక శాఖ సహాయ కార్యదర్శి సంతకం చేసిన ఫైలు ఈ విషయాన్ని తెలుపుతుందని అన్నారు.

శ్రీ కె. కరుణాకరన్ (రాం), శ్రీ కె. ఎం. జార్జి (కేరళ కాంగ్రెసు)లు ఈ ప్రకటనపట్ల సంతృప్తి చెందలేదు. కానిభాషలి శ్రీ దేవరాజ అర్స్ పార్టీ, ఈ చర్చను ముగించి, సభలోకి అంశం తీసుకున్నారు.

—o:o—

కేరళ ఆర్థికమంత్రి ఆరోపణలు: నంబూద్రిపాద్ ఖండన

న్యూఢిల్లీ, జనవరి 21 : జనవరి 15వ తేదీన రాష్ట్ర శాసన సభలో ప్రసంగిస్తూ ఆర్థిక మంత్రి పి. కె. కుంజు (కె. ఎస్. ఎస్. పి) తనకు రాజీనామా దురుద్దేశాలను అంటగట్టారని, ఈ ఆరోపణలు వాస్తవం కాదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నేడు రాష్ట్ర శాసనసభలో ఖండించారు.

శ్రీ ఎల్. ఎస్. ఉన్ని ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున రవాణా మంత్రి సమాధానమివ్వడంతో సంబంధం ఉల్లంఘన ఏదీ లేదని ఆయన చెప్పారు.

శ్రీ ఉన్ని ప్రస్తుత ప్రభుత్వం కల్పించిది గెజెటెడ్ పదవులు వాటికి అయే అదనపు ఖర్చు సంబంధించి ప్రశ్నించారు. ఇవి ఆర్థిక మంత్రిని ఉద్దేశించి అడిగారు. కాని ఆ ప్రశ్నకు రవాణా మంత్రి సమాధానమిస్తూ "దీనికి సంబంధించిన వివరాలు సేకరించడం జరుగుతున్నారు.

ఈ ప్రశ్న మొదట ఆర్థిక మంత్రి నుద్దేశించి అడిగినదేనని కాని ఇది పబ్లిక్ వర్క్స్ శాఖ: బదిలీచేయబడిందని, అందువల్ల రవాణా మంత్రి ఆ ప్రశ్నకు సమాధానమిస్తూ, వివరాలు సేకరించబడుతున్నవని చెప్పారని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఈ ప్రశ్నను రవాణా మంత్రి సమాధానమివ్వడం సక్రమమేనని ఆయన అన్నారు. ఒక మంత్రి సభలో లేనప్పుడు, ఆయన సూచించిన మేరకు మరొక మంత్రి ప్రశ్నలకు సమాధానమివ్వడం పద్ధతి అని, తాను సభలో లేనప్పుడు రెవెన్యూమంత్రి శ్రీమతి గౌరి సమాధానమిస్తూ సమాధానాలిస్తారని, జనవరి 15న తాను శ్రీమతి గౌరి కూడా సభలో లేనందున రవాణా మంత్రి తన తరపున సమాధానమిచ్చారని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు.

కొన్ని గెజెటెడ్ పదవుల విషయంలో లెక్కలు చెప్పడానికి ప్రభుత్వం భయపడుతున్నదని, అందుకే వివరాలు సేకరించబడుతున్నట్లు సమాధానమిచ్చి ఎస్పించుకున్నారని ప్రతిపక్ష నాయకులు చేసిన ఆరోపణలను కూడా ఆయన ఖండించారు.

ఈ పదవుల విషయంలో అడిగిన ప్రశ్నకు సమాధానం విషయమై వచ్చిన వివాదంపై ఆర్థికమంత్రి కుంజు మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున ఏ ప్రశ్నకైనా సమాధానమిచ్చే అధికారం ముఖ్యమంత్రికి కలదని అంగీకరించారు. కాని ఈ ప్రశ్న ప్రత్యేకంగా తనను అడిగినదని, తాను సభలో ఉండగానే, మరొక మంత్రిచేత సమాధానమిచ్చారని, ముఖ్యమంత్రి పార్టీ (అతివాద కమ్యూనిస్టు) పార్టీ సభ్యుడే ఈ వివాదం తెచ్చారని అన్నారు.

ఆర్థిక శాఖ, పబ్లిక్ వర్క్స్ శాఖలు ఈ ప్రశ్నను బదిలీ చేసినట్లు ముఖ్యమంత్రి నేడు ప్రకటించారని, కాని తాను ఆర్థిక శాఖ అధికారులను అడగగా, తమకు ఈ విషయం తెలియదని వారన్నారని కుంజు అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ వెంటనే జోక్యం చేసుకుంటూ, తాను వాస్తవమే చెప్పానని, ఆర్థిక శాఖ సహాయ కార్యదర్శి సంతకం చేసిన ఫైలు ఈ విషయాన్ని తెలుపుతుందని అన్నారు.

శ్రీ కె. కరుణాకరన్ (రాం), శ్రీ కె. ఎం. జార్జి (కేరళ కాంగ్రెసు)లు ఈ ప్రకటనపట్ల సంతృప్తి చెందలేదు. కానిభాషలి శ్రీ దేవరాజ అర్స్ పార్టీ, ఈ చర్చను ముగించి, సభలోకి అంశం తీసుకున్నారు.

—o:o—

హైదరాబాదు, జనవరి 21 : ప్రముఖ న్యాయవాది గోవిందరావు నాయుడు 6 మంది సభ్యులు గల ప్రతినిధి వర్గం 18, 19తేదీలలో నాగార్జునసాగర్ సందర్శించింది.

ప్రపంచంలోనే అతిపెద్దదైన నాగార్జునసాగర్ ఆనకట్ట ఆసియా ఖండానికి ఆదర్శప్రాయమని వారు పేర్కొన్నారు. ఆ ప్రదేశంలో ఆర్థికాభివృద్ధి కొరకు ఆ ప్రాంతం నుండి ఎక్కువ మంది ప్రజలు వలసపోకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డ